సంపుటము III
నెం· 7

23 ఆగస్టు, 1992
శుక్రవారము,
(శక సం· 1914,
భాద్రపదము – 6)·

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

## అధికార నివేదిక

## విషయ సూచిక

| | | పేజీ నెం· |
|---|---|---|
| 1· | సభా కార్యక్రమము· | 519 |
| 2· | ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు· | 525 |
| 3· | వివరణ నిమిత్తం కోరిన అంశం: | |
| | – ప్రశ్న నెం· 54 (6770) వాయిదా పడడం గురించి· | 535 |
| 4· | ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు· | 549 |
| 5· | ప్రశ్నలు – వ్రాతపూర్వక సమాధానములు· | 555 |
| 6· | సభా కార్యక్రమము· | 568 |

(తరువాయి 3వ కవరులో

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ముద్రణాలయ కమీషనరుగారిచే శాసనసభ
ముద్రణాలయము, హైదరాబాదు నందు ముద్రించబడినది
1993·

ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ప్రధానాధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ డి. శ్రీపాదరావు |
| ఉపసభాపతి | : | శ్రీ ఎ. ధర్మారావు |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ కె. ప్రభాకరరావు |
| | : | శ్రీ సి.హెచ్. హరరామజోగయ్య |
| | : | శ్రీమతి మేరీ రవీంద్రనాధ్ |
| | : | శ్రీమతి కె. ప్రతిభాభారతి |
| | : | శ్రీ కె. ఎర్రన్నాయుడు |
| | : | శ్రీ మహమ్మద్ రజబ్ ఆలీ |
| కార్యదర్శి | : | శ్రీ ఎ.వి.కె. కృష్ణమూర్తి |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ ఎ. పద్మనాభన్ |
| | : | శ్రీమతి ఎం.వి.ఎస్. జయలక్ష్మి |
| ఉప కార్యదర్శులు | | శ్రీ జి. రంగారెడ్డి |
| | : | శ్రీ ఎ. సత్యనారాయణమూర్తి |
| | : | శ్రీ డి. సుబ్రహ్మణ్యం |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ ఎ.డి. భాస్కరరెడ్డి |
| | : | శ్రీ టి.ఎస్. రామచంద్రరావు |
| | : | శ్రీ ఎ. వెంకటరావు |
| | : | శ్రీ ఎస్. స్టైలాస్ |
| | : | శ్రీ వై. వెంకటేశ్వరరావు |
| | : | శ్రీ ఎం. శ్రీరామమూర్తి |
| | : | శ్రీ బి. సుబ్బారావు |
| | : | శ్రీ హెచ్. మణిభూషణాచారి |
| | : | కుమారి డి. ఇందిరాదేవి |
| | : | శ్రీ ఎమ్.హెచ్. కేశవరావు |

(ఏడవ సమావేశము: ఏడవ రోజు)

శుక్రవారము, ఆగస్టు 28, 1992

(సభ ఉదయం 8.30 గంటలకు సమావేశమైనది)
(సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు)

## సభా కార్యక్రమము

మిస్టర్ స్పీకర్:- క్వశ్చన్ నెం. 6873.......

శ్రీ ఎన్.టి. రామారావు (హిందూపూర్):- అధ్యక్షా, నో... నో....

(తెలుగుదేశం పార్టీ సభ్యులు లేచి నో. నో... అన్నారు)

పంచాయతీరాజ్‌శాఖా మంత్రి (శ్రీ జలగం ప్రసాదరావు):- అధ్యక్షా, (అ) కు సమాధానం...

(ఇంటరప్షన్)

(తెలుగుదేశం పార్టీ సభ్యులు మళ్లీ నో... నో... అన్నారు)

మిస్టర్ స్పీకర్:- దిస్ హజ్ బికం ఎ హేబిట్... కూర్చోండి మీరు... క్వశ్చన్ అవర్ తరువాత వింటాను అన్నాను.

శ్రీ ఎన్.టి. రామారావు:- ఆన్ ఎకౌంట్ ఆఫ్‌ది ఇంపార్టెంట్ డెవలప్‌మెంటు... నేను మాట్లాడే అవకాశం యివ్వాలి. నేను మాట్లాడతాను...

మిస్టర్ స్పీకర్:- నిన్నకూడా అదే మొదలు అయింది.

శ్రీ కె. విద్యాధరరావు (చింతలపూడి):- మైకుయివ్వాలి.......

An asterisk before the name indicates confirmation by the Member.

శ్రీ ఎన్. టి. రామారావు:- మీరుమాకుమైకు యివ్వకపోయినా మాట్లాడతాను పోయినగొంతు ఎలాగూ పోయింది.

మిస్టర్ స్పీకర్:- క్వశ్చన్ అవర్ తరువాత మాట్లాడవచ్చు.

శ్రీ ఎన్ టి. రామారావు:- నేను చెప్పేది వినండి దయచేసి... క్వశ్చన్ అవర్ వద్దు అనడంలేదు. దయచేసి అంగీకరించండని కోరుతున్నాను... అధ్యక్షా, అందరికి తెలిసిన విషయం. 5 రోజుల నుంచి మెడికల్ కాలేజీల ప్రైవేటైజేషన్ విషయంలో, క్యాపిటేషన్ విషయంలో ఇక్కడ తలకాయలు పగలకొట్టుకుంటున్నాం. ప్రభుత్వానికి చెప్పుతున్నాకూడా వారు యిష్ట ప్రకారం వెళ్ళుతున్నారు. కాని ప్రజాస్వామ్య మర్యాద, మాటలు, మా అభ్యర్థనను వినలేదు, తమకు తెలిసిన విషయం. ఆల్ రెడి, యూనియన్ ప్రభుత్వం కలుగ చేసుకున్నందుకు మనరాష్ట్రపతిగారికి, అర్డినెన్సు జారీ చేసినందుకు పూర్తిగా అభినందిస్తు న్నాను యీ సందర్భంగా. దీన్ని ముఖ్యంగా, యీ అర్డినెన్స్ జారీచేసిన తరువాత ఏ కాలేజీలు కూడా, ఇండియన్ మెడికల్ కౌన్సిల్ యొక్క అప్రూవల్ లేనిదే ఏవి కూడా, ప్రారంభించకూడదని స్పష్టంగా చెప్పడం జరిగింది. ఇప్పుడు, ముఖ్యంగా, ఇక్కడ ప్రభుత్వం వారు యిచ్చిన 20 కళాశాలలు కూడా ఇంతవరకు ప్రారంభం కాలేదు. హైకోర్టు అడ్మిషన్స్ మీద స్టే ఇచ్చింది. ఎడ్మిషన్స్‌గాని, కాలేజీలుగాని ప్రారంభించడం ఏమీ జరగలేదని యీ సందర్భంగా తమకు మనవి చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్:- నేను ఒక్కటే చెప్పుతున్నాను. క్వశ్చన్ అవర్ తరువాత వింటాను అన్నాను. వినకుంటే ఎట్లా? క్వశ్చన్అవర్ తరువాత ఇస్తాను అంటున్నాను.

శ్రీ ఎన్. టి. రామారావు.- అధ్యక్షా, కనీసం ప్రభుత్వం మంజూరు చేయడానికి అర్థం వుండాలి. ఎక్స్పర్టు కమిటీ రిపోర్టు అయినా పెట్టాలని అడిగాము. కోర్టులో ఎడ్వకేటు జనరల్‌గారి వాదనచూస్తే - ఏవిధంగా వుందో తమరు గ్రహించి వుంటారు. అసెంబ్లీలో అడుగుతున్నాను కాబట్టి, అక్కడ కూడా మా బాధ్యత వుంటుందని, అక్కడ నుంచి యిక్కడ, యిక్కడ నుంచి అక్కడ....

(ఇంటరప్షన్)

మిస్టర్ స్పీకర్:- క్వశ్చన్ అవర్ తరువాత డెఫినెట్‌లీ వి హియర్ యిట్ .. రామా రావుగారూ మీకు తెలియనిది లేదు, అనుభవజ్ఞులు... ఐవిల్ ఎలౌ అఫ్టర్ క్వశ్చన్ అవర్..

శ్రీ ఎన్. టి. రామారావు:- ప్రాధాన్యత దీనికి యిస్తామని చెప్పండి. ఇప్పటిదాకా పెడచెవిన పెట్టారు. పెడచెవిన పెట్టడానికి వీలులేదు.

మిస్టర్ స్పీకర్:- క్వశ్చన్ అవర్ తరువాత ....

న్యాయశాఖా మంత్రి (శ్రీ డి. కె. సమరసింహారెడ్డి).- క్వశ్చన్ అవర్‌స్టార్టు చేశారు. మంత్రిగారు జవాబు యిచ్చారు. తమరు రూలింగు యివ్వవలసిందిగా కోరుతు న్నాను. అదర్‌వైజ్ యిట్ విల్ నాట్ గో అన్ రికార్డు....

శ్రీ ఎన్.టి. రామారావు:- హౌసు అర్డర్‌లో లేనిది బిజినెస్ జరగడానికి వీలు లేదు.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- లేచి నిలబడడం, హౌసు ఆర్డర్‌లో లేదనడం, రూల్సు చట్టం తెలుసా? పెద్దగా మాట్లాడుతున్నారు. తన అల్లుడు విషయంలో కర్నాటక పరిషత్తులో మూడుసార్లు హైకోర్టు ఛీ, ఛీ, అని కొట్టి వేసినా కూడా.... పెద్దమనుషులు నీతులు మాట్లాడుతున్నారు....

మిస్టర్ స్పీకర్:- క్వశ్చన్ అవర్ తరువాత వింటాను అన్నాను. అయాం గివింగ్ దిస్ రూలింగు అల్సో... ఏద్చెనాగాని, క్వశ్చన్ అవర్ తరువాత వింటాను.

శ్రీ కె. విద్యాధరరావు:- xxx

Mr. Speaker:- It should not go into records. I will allow after the Question-hour

Sri D.K. Samarasimha Reddy:- Sir, it is a pity for me to hear from him that an ordinance is amounting to strictures. It is not understood by them. Ordinance is the legislative competence of the Parliament as well as the State Legislature. The President or the Governor promulgates the ordinance. What is this?

Mr. Speaker:- Rama Rao garu, after question-hour I will allow it. If anybody discusses it now, it does not go into the records.

శ్రీ ఎన్.టి. రామారావు:- ***

(ఇంటరప్షన్)

మిస్టర్ స్పీకర్:- క్వశ్చన్ అవర్ తరువాత... If you want I will postpone everything for tomorrow. This is not the way. The House should be in order. క్వశ్చన్ అవర్ తరువాత వింటాను అన్నాను. ఐ విల్ ఎలో యు. హౌసు షుడ్ బి ఇన్ అర్డర్... రికార్డులోకి పోదు అని చెప్పాను....

*** Expunged as ordered by the Chair.

8 40 శ్రీ సిహెచ్ విద్యాసాగరరావు (మెట్‌పల్లి) — ఇది సింపుల్ ఇష్యూ. తమరు వారిని
హ అలౌవ్ చేశారు. వారు ఒక విషయం చెప్పిన తరువాత మా అందరితో కూడా ఒక విషయం చెప్పించండి.

మిస్టర్ స్పీకర్ — అందరు ఒక విషయం చెబితే క్వశ్చన్ అవర్ ఎలా నడుస్తుంది? ఏమిటిది? ముందు క్వశ్చన్ అవర్ తీసుకోవాలని బిజినెస్ అడ్వయిజరీ కమిటీలో నిర్ణయం తీసుకోవడం అయింది. ఆ విషయం తమరే చెప్పారు. క్వశ్చన్ అవర్ తరువాత వెంటనే అలౌవ్ చేస్తాను.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:— నిన్న, మొన్న ఇచ్చారు సర్. ఇప్పుడు ఇండియన్ మెడికల్ కౌన్సిల్ పర్మిషన్ కోసం ప్రెసిడెంట్ ఆర్డర్ ఇచ్చింది. అది మన రాష్ట్రానికో, లేకపోతే స్ట్రిక్చర్స్ పాస్ చేయడానికో సంబంధం లేదు.

మిస్టర్ స్పీకర్.— సంబంధం లేదు.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:— నాకు అవకాశం యివ్వండి సర్.

మిస్టర్ స్పీకర్:— అవకాశం అందరికి యివ్వాలి. క్వశ్చన్ అవర్ తరువాత అలౌవ్ చేస్తాను అన్నాను. కానీ క్వశ్చన్ అవర్ వద్దు, మేమే అసెంబ్లీని నడుపుతాం అని అంటే ఏమి చేస్తాము. క్వశ్చన్ అవర్ అయిన తరువాత మాట్లాడుదాము.

శ్రీ సిహెచ్. విద్యానాగరరావు.— ఇది ముఖ్యమైన ఇష్యూ కాబట్టి వారికి సమయం ఇవ్వండి.

శ్రీ ఎన్.టి. రామారావు:— దయచేసి అనుమతి ఇవ్వమని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్.— రామారావుగారూ, క్వశ్చన్ అవర్ తరువాత అలౌవ్ చేస్తాను.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:— 5 నిమిషాలలో అయిపోతుంది సర్. ఈ ఇష్యూ తరువాత క్వశ్చన్ అవర్ టేకప్ చేయవచ్చు. ప్రొసీడింగ్స్ ఆపడం అనే సమస్యే లేదు. ప్రధాన ప్రతిపక్ష పార్టీకి చెందిన వారు, ఒక విషయం చెబుతాము అంటున్నారు. చెప్పనియ్యండి. తరువాత మా అభిప్రాయాలు చెబుతాము.

మిస్టర్ స్పీకర్:— ఎలా అయిపోతుంది. క్వశ్చన్ అవర్ ఎలా నడుస్తుంది?

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:— నడుపుతాము. 10 నిమిషాలలో పూర్తి చేస్తాము. 10 నిమిషాలలో పూర్తి కాకపోతే రికార్డులనుంచి తొలగించండి. అది తమరికే వదలివేస్తాము.

మిస్టర్ స్పీకర్.— మరల ఇదే ఆనవాయితీగా పెట్టుకుందామా? ప్రతి ఇష్యూ ముఖ్యమే. తెలంగాణా ఇష్యూ వచ్చినా, రాయలసీమ ఇష్యూ వచ్చినా, ఆంధ్రా ఇష్యూ వచ్చినా దేనికదే ముఖ్యము. ముఖ్యము కాని ప్రశ్న ఏది?

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- 5, 10 నిమిషాలకన్నా ఎక్కువ అయితే తమరే ఆపండి. ఒక ఓపీనియన్ చెప్పి ఆగుతాము.

మిస్టర్ స్పీకర్:- మీరు ఆగే క్వశ్చన్ అయితే మరి ఇందాకటి నుంచి నేను ఆగమంటున్నాను గదా?

(అంతరాయం)

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, ఇంత సమయంలో ఈ ఇష్యూ అయిపోయేది.

శ్రీ జలగం ప్రసాదరావు:- అధ్యక్షా, క్వశ్చన్ అవర్ మొదలయింది.

శ్రీ ఎన్.టి. రామారావు:- నో, నో, .....

శ్రీ జలగం ప్రసాదరావు:- నేను ఆల్‌రడీ రిప్లయ్ ఇచ్చాను.

(ఇంటరప్షన్)

Mr. Speaker:- You do not want to hear... How can I help? Whatever it may be, I will hear after the question hour...

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- క్వశ్చన్ అవర్ మొదలు పెట్టారు. దానిని కానియ్యండి. క్వశ్చన్ అవర్ తరువాత వాళ్ళు ఏదయినా అడగదలచుకుంటే అడగనియ్యండి. చెప్పుకోడానికి వాళ్ళకు హక్కు వున్నది. జవాబు చెప్పవలసింది వుంటే చెబుతాము. Let us go ahead with question hour.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- క్వశ్చన్ అవర్ తరువాత అలౌవ్ చేస్తాను.

(అంతరాయం)

శ్రీ ఎన్.టి. రామారావు:- అధ్యక్షా, తమరు మా రెస్క్యూకురావాలి.

మిస్టర్ స్పీకర్:- నేను క్వశ్చన్ అవర్ తరువాత వింటాను అన్నాను. రామారావుగారు మీరు మా రెస్క్యూకురావాలి. మేము మీ రెస్క్యూకురావాలి.

శ్రీ ఎన్.టి. రామారావు:- తమరు నిన్న తరువాత అంశానికి వెడదామంటే మేము ఏమీ అభ్యంతరం తెలుపలేదు. తమరు చెప్పిన మాట విన్నాం. ఇప్పుడు మన గొడవలన్నీ ప్రక్కకు పెట్టండి. ప్రభుత్వం ఆర్డినెన్స్ ఇచ్చింది.

మిస్టర్ స్పీకర్:- ఇవ్వనీయండి. ఆర్డినెన్స్ ఇస్తే ఇప్పుడు ఏమయింది? దీని మీద తరువాత మాట్లాడుదాము?

శ్రీ ఎన్.టి. రామారావు:- మా భావన వినండి.

మిస్టర్ స్పీకర్:- నేను మీ మాట విన్నాను. హడావిడి చేసేందుకు కాదు. క్వశ్చన్ అవర్ అయిన తరువాత అలౌవ్ చేస్తాను. క్వశ్చన్ అవర్ కాకముందే నాదే ముఖ్యం అని అనుకుంటే ఎలా రామారావుగారు? తమరికి అనుభవం వున్నది.

శ్రీ ఎన్.టి. రామారావు:- గుడ్డిగా వ్యవహరిస్తున్న ఈ ప్రభుత్వం మొండి విధానానికి ఇవాళ రాష్ట్రం విచ్ఛిన్నబిడ్డబడిందని అంటున్నాము. Atlast the President had to interfere. వారికి ఆ జ్ఞానం లేదు. చదువును అమ్ముకుంటున్నారు.

మిస్టర్ స్పీకర్:- అడ్జర్న్‌మెంట్ మోషన్‌ను డిస్‌అలౌవ్ చేసినప్పుడు కూడా నేను క్వశ్చన్ అవర్ తరువాత అన్నాను. It does not look nice....

శ్రీ ఎన్.టి. రామారావు:- ప్రజాస్వామ్య హక్కులను బజారులో పెడుతున్నారు. చదువులను అమ్ముకుంటారా?

మిస్టర్ స్పీకర్:- ఆర్డినెన్స్ వచ్చిందనుకుంటే ఆర్డినెన్స్ తరువాత తమరు మాట్లాడుకోవచ్చు. No sooner than question hour I will allow you.

శ్రీ ఎన్.టి. రామారావు:- ప్రభుత్వం జి.ఒ.ను విత్‌డ్రా చేసుకోవాలి.

మిస్టర్ స్పీకర్:- క్వశ్చన్ అవర్ ఆల్‌రడీ మొదలు పెట్టాము. బిజినెస్ కానీయ్యండి. మీకు సమయం ఇస్తానని అంటున్నాను. క్వశ్చన్ అవర్ పూర్తి కాగానే ఇమీడియెట్‌గా మీకు సమయం ఇస్తాను.

శ్రీ ఎన్.టి. రామారావు:- అది మరువరుగదా? మా హక్కులను పరిరక్షించడం లేదు.

Mr. Speaker:- I will give you no sooner than question hour. I will give you definitely.

సిమెంటు కంపెనీలనుండి బయానా మొత్తములను తిరిగి రాబట్టుట

51—

*6873— శ్రీ బూరగడ్డ వేదవ్యాస్ (మల్లేశ్వరం):— పంచాయతీ రాజ్య శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) ఆంధ్రా సిమెంట్ కంపెనీవారు 1984 నుండి లెవీ సిమెంటు సరఫరా నిమిత్తం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ల (పి·ఆర్·) నుండి అనేక లక్షల రూపాయలను బయానాగా వసూలు చేసిన విషయం వాస్తవమేనా;

(ఆ) సిమెంటు కంపెనీలు సిమెంటును సరఫరా చేయుటలో విఫలమైనప్పుడు బయానా తీసుకున్న తేదీనుండి 30 రోజుల లోపల ఆ బయానామొత్తమును తిరిగి చెల్లించని యెడల భారతప్రభుత్వపు సిమెంటు నియంత్రణాధికారిచే 27—9—1978 తేదీన జారీ చేయబడిన మెమో నెం· సిసి/సిఓ/20(7)/74/7400 ప్రకారం బయానా సొమ్మునై సంవత్సరానికి 14 శాతం వడ్డీ విధించబడు విషయం వాస్తవమేనా;

(ఇ) ఆ బయానా మొత్తమును వడ్డీతోసహా తిరిగి రాబట్టుటకు రాష్ట్రంలోని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు (పి·ఆర్) ఏమైనా చర్యలు తీసుకున్నారా; లేనిచో, అట్లు చేయనందుకుగాను వారిపై తీసుకున్న చర్య యేమి?

(ఈ) డివిజనులవారీగా సిమెంటు కంపెనీల నుండి వడ్డీతోసహా వసూలు చేయవలసిన బయానా మొత్తముల వివరముల పట్టికను సభాసమక్షములో ఉంచెదరా?

శ్రీ జలగం ప్రసాదరావు:— (అ) అవునండి·

(ఆ) అవునండి·

(ఇ) అవునండి· సిమెంటు సరఫరాకుగాను సిమెంటు కంపెనీలకు రూ· 1,49,08,720/—ను అడ్వాన్సుగా ఇవ్వడమయింది· కంపెనీల నుండి ఇంతవరకు వడ్డీతో సహా రూ· 84,28,112/—ల మొత్తాన్ని రాబట్టడం జరిగింది· వడ్డీతో సహా అడ్వాన్సులను రాబట్టడానికై ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు (ఎ·ఆర్) సంబంధిత సిమెంటు కంపెనీలతో నిరంతరం సంప్రదిస్తున్నారు·

(ఈ) వివరణను సభాసమక్షంలో వుంచడమైంది·

శ్రీ బి· వేదవ్యాస్:— అధ్యక్షా, ఇంక ఎంత మొత్తం ఇంటరెస్టు క్రింద వసూలు చేయాలి? ఇంటరెస్టు వసూలు చేయని వాళ్ళను — బ్రీఫ్ బార్ చేసిన ఇంజనీర్స్ మీద ఏమయినా చర్య తీసుకొంటారా? 1984వ సంవత్సరం నుంచి గత ప్రభుత్వ హయాంలో సిమెంట్ కంపెనీలతో లాలూచీ పడి ఇంటరెస్టు వసూలు చేయని మాట వాస్తవమా? ఎప్పటి నుంచి వసూలు చేయడం ప్రారంభించారు?

శ్రీ జలగం ప్రసాదరావు:– 1984వ సంవత్సరం నుంచి 1987వ సంవత్సరం వరకు ఈ సిమెంట్ పర్ఛేజ్ చేయడం జరిగింది. దఫాల వారీగా అడ్వాన్స్ యివ్వడం జరిగింది. ఇంకా 1 కోటి 47 లక్షల 90 వేల 400 రూపాయలు రావలసి వున్నది. దఫాల వారీగా సిమెంట్ తీసుకోవడం జరుగుతుంది. దీనిలో ఇంజినీర్స్ లేరు. మద్రాసు కంట్రోల్ అథారిటీ రూల్స్ ప్రకారం సిమెంట్ సరఫరా అయిన 30 రోజుల లోపల డబ్బు కట్టాలి. ఆ ప్రకారం మనం డబ్బు కట్టాము. సిమెంట్ సప్లయ్ చేయడం జరుగుతుంది. 14 శాతం వడ్డీతో సహా వసూలు చేస్తున్నాము. ఎప్పటి నుంచి వసూలు చేస్తున్నారన్న దానిలో పంచాయతీరాజ్ మంత్రిగారు రావడంతోనే రివ్యూ చేసి దానిని తీసుకోవడం జరిగింది.

శ్రీ టి. వేదవ్యాస్:– గత ప్రభుత్వ హయాంలో 30 రోజులలో సిమెంట్ సప్లయ్ చేయకపోతే ఆ డబ్బు మొత్తం వడ్డీతో సహా తిరిగి రాబట్టని ఇంజనీర్స్‌పై చర్య ఎందుకు తీసుకోలేదు? ఎందుకంటే సమయం మించిపోతున్నది. లీగల్‌గా మూడు సంవత్సరాలు దాటితే ఎలాంటి రికవరీ చేయలేము గనుక వారి మీద చర్య తీసుకుంటారా? గత ప్రభుత్వంలో కొంత మంది పెద్దలకు ఈ సిమెంట్ కంపెనీలతో సంబంధం వున్నది.

శ్రీ జలగం ప్రసాదరావు:– దానిని దృష్టిలో పెట్టుకుని ఇప్పుడు పంచాయతీరాజ్ డిపార్ట్‌మెంట్‌లో కాంట్రాక్టుకు ఇచ్చిన వర్క్సుకు సిమెంట్ కొనుగోలు మొత్తం కూడా మన సి.ఆర్.పి. వర్క్సులాగా కాంట్రాక్టర్స్‌కు వుండేలా సిమెంట్ ప్రొక్యూర్ చేసుకోవడం జరుగుతుంది. ఇకనుంచి డిపార్ట్‌మెంట్ కొనకూడదని నిర్ణయం తీసుకోవడం జరిగింది. బకాయి వున్న డబ్బుకు సిమెంట్ తీసుకోవాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఇంజనీర్స్‌కు దఫాల వారీగా రూ. 2 లక్షలు, రూ. 3 లక్షలు అడ్వాన్స్ ఇవ్వడం జరిగింది. తప్ప దీనిలో ప్రత్యేకంగా వారి ఇన్‌వాల్వ్‌మెంట్ లేదు. ఈ 14 శాతం వడ్డీ మీద ఆల్‌రెడీ పేమెంట్ వచ్చింది. ఇప్పటికి 84 లక్షల రూపాయలు కలెక్టు చేశాము. ఇంక మిగిలిన 1 కోటి 47 లక్షలు ఎంత త్వరగా వీలయితే అంత త్వరగా కలెక్టు చేస్తాము.

శ్రీ టి. వేదవ్యాస్:– 1984వ సంవత్సరం నుంచి 1989వ సంవత్సరం వరకు ఎందుకు వసూలు చేయలేదు? వాళ్ల మీద చర్య తీసుకుంటారా?

శ్రీ జలగం ప్రసాదరావు:– 1984వ సంవత్సరం నుంచి 1987వ సంవత్సరం వరకు ఇన్‌స్పెక్షన్ చేయడం జరిగింది. ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్, ఆర్ అండ్ బి డిపార్ట్‌మెంట్ కూడా రివ్యూ చేయడం జరిగింది.

శ్రీ డి. రాజగోపాల్ (ఆచంట):– ఎరేత అమౌంట్ అడ్వాన్స్ ఇచ్చారు? అడ్వాన్స్ కట్టలేని సమయంలో 14 శాతం వడ్డీ చొప్పున మొత్తం ఎంత ఇంటరెస్టు కలెక్టు చేశారు? రాష్ట్రం మొత్తం మీద ఇదేనా, లేక ఇంకా ఏదయినా సిమెంట్ మీద వున్నదా?

శ్రీ జలగం ప్రసాదరావు:– మొత్తం మీద ఇచ్చిన అడ్వాన్స్ 1 కోటి 47 లక్షల 99 వేల 446 రూపాయలు. 84 లక్షల రూపాయలు రికవరీ చేయడం జరిగింది. 14 శాతం చొప్పున ఇంటరెస్టుతో సహా వసూలు చేస్తున్నాము.

శ్రీ టి. వేదవ్యాస్:– రికవరీ చేయని వాళ్ల మీద చర్య ఏమి తీసుకుంటారు?

శ్రీ జలగం ప్రసాదరావు:– ఇంజనీరింగ్-ఇన్-చీఫ్ ఆధ్వర్యంలో సపరేట్‌గా సేల్ ఓపన్ చేశాము. 4, 5 నెలల్లో రికవరీ పూర్తి అవుతుంది. రికవరీ చేయకపోతే చర్య తీసు కుంటాము.

మిస్టర్ స్పీకర్:– క్వశ్చన్ నెం. 5445 పోస్టును అడిగి చేస్తున్నాను. విఠల్‌రెడ్డిగారికి అర్జంట్‌గా ఇంటికి వెళ్లే పని వున్నందున వారి రిక్వెస్టు మీద ఈ క్వశ్చన్‌ను ఇప్పుడు తీసుకుందామా? I am taking it up instead of second question, if you desire.

Sri P. Ashoka Gajapathi Raju (Vizianagaram):- Sir, yesterday also.....

Mr. Speaker:- If you have objection I will go to second question. I will ask him to postpone it.

Sri P. Ashoka Gajapathi Raju:- Yesterday also you have used your extraordinary power. By that what is happening is that some member's questions which have to come in the normal course are coming after 9.30 a.m., and they are loosing supplementaries. I am just bringing it to your notice.

మిస్టర్ స్పీకర్:– విఠల్‌రెడ్డిగారి అభ్యర్థన ఏమనగా చాలా పెద్ద పని వున్నందున ఒక నిమిషమే సమయం తీసుకుంటాను అన్నప్పుడు క్వశ్చన్ పోస్ట్‌పోన్ చేయవలయునా అని మిమ్ములను అడిగాను. He has requested me. Therefore, I am asking. Shall I allow him?

Sri P. Ashoka Gajapathi Raju:- Yes, Sir.

## కృష్ణాజిల్లాలో 'బ్లాక్‌బోర్డు ఆపరేషన్' పథకానికి సాధనసామాగ్రి కొనుగోలులో మోసము

59—

*5445–వ్రా– సర్వశ్రీ సి. విఠల్‌రెడ్డి (నర్సాపూర్), పి. నారాయణరావు (మునుగోడు), జి. యాదగిరిరెడ్డి (రామన్నపేట), కె. భిక్షం (బూర్గంపహాడ్), ఎం. ఓంకార్ (నరసంపేట్), డి. చినమల్లయ్య (ఇందుర్తి):– ప్రాథమిక సెకండరీ విద్యాశాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) కృష్ణా జిల్లాలో 'ఆపరేషన్ బ్లాక్‌బోర్డు' పథకం క్రింద సాధనసామాగ్రిని కొనుగోలు చేయుటలో 20 లక్షల రూపాయల కంటే అధికంగా మోసం జరిగినట్లు నాణ్యతాపరీక్షా సంఘం తన నివేదికలో పేర్కొన్న విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, అందుకు బాధ్యులైన వారిపై తీసుకున్న చర్య ఏమి?

ప్రాథమిక, మాధ్యమిక విద్యాశాఖ మంత్రి (డా. పి.వి. రంగారావు):- (అ) కాదండి. కృష్ణా జిల్లాలో ఆపరేషన్ బ్లాకుబోర్డు పథకం క్రింద సాదన సమాగ్రిని కొనుగోలు చేయడంలో దుర్వినియోగం ఏమి జరగలేదు. వాస్తవానికి, జెడ్.పి.పి. కమిటి నివేదికపై డి.ఇ.ఓ.అర్.జె.డి నుండి రిమార్కులను కోరడమయింది. ఇటీవలనే డి.ఇ.ఓ రిమర్కులు అందాయి. నివేదికను పరిశీలించినమీదట జిల్లా కలెక్టరు అధ్యక్షతనగల జిల్లా స్థాయి కొనుగోలు కమిటీ సామాగ్రిని కొనుగోలు చేసినందువల్ల, ప్రమాణాల మేరకు ఫేడకాన్/ఎం.సి.సి.సి వంటి ప్రభుత్వ ఏజెన్సీల నుండి కొనుగోళ్ళు చేసినందువల్ల ఆరోపణలో నిజంలేనట్లు వెల్లడయింది. సామాగ్రి కొనుగోలు అయిన తర్వాత ఒకటి, రెండు సంవత్సరాలకు జెడ్.పి.పి. కమిటీ వాటిని చూడటం జరిగింది. ఆ సమయానికి కొంత సామాగ్రి సహజంగా పాడయ్యే అవకాశంవుంది.

(ఆ) ఈ ప్రశ్నకు తావులేదు.

8.50 ఉ. శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:- అధ్యక్షా ఈ జిల్లా కలెక్టరు అధ్యక్షతలో కొనుగోలు కమిటీ సమావేశం ఎప్పుడు జరిగింది? ఈ 20 లక్షల రూపాయల సామాగ్రిని ఎప్పుడు తీసుకున్నారు? సామగ్రితో తీసుకున్న స్పైన్స్ పరికరాలు ఉంటాయి కదా, అని చెడిపోయే అవకాశం ఎందుకు వస్తుంది? ఇప్పడయినా సంపూర్ణంగా విచారణ చేయడానికి ఉన్నతమైన అధికారిని పంపి విచారణ చేయ్యండి. స్పష్టంగా సమాధానం చెబుతారా?

డా. పి.వి. రంగారావు:- రింగ్స్ కానీ ఫుట్ బాల్, వాలీబాల్, రబ్బర్ బాల్, స్కిపింగ్ రోప్, వాటర్ డ్రమ్స్, స్కూల్ బెల్ వంటివి కొన్ని 8,9 ఐటెమ్స్ కొంత కాలం తరువాత...

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:- నేను అడిగింది అది కాదు. కలెక్టరు సమక్షంలో ఎప్పుడు మీటింగ్ జరిగింది? సామాను ఎప్పుడు తీసుకున్నారు? ఎంత కాలానికి కొన్నారు? రూ. 20 లక్షల విలువ గలవి కొన్నారు. రెండు సంవత్సరాలలో పాడయ్యే అవకాశం ఉన్నవి ఉన్నాయని మంత్రిగారే అంటున్నారు. అవినీతి ధృవీకరణ జరుగుతోంది కనుక ఇప్పుడుయినా ఉన్నతమైన అధికారిని పంపి ఆ విషయాలను తెలుసుకుని సభకు చెబుతారా?

డా. పి.వి. రంగారావు:- కలెక్టరు ఛైర్మన్‌గా జిల్లా కొనుగోలు కమిటీ 1.10.90న సమావేశం ఏర్పాటు చేసి గోనుగోలు చేసిన తరువాత జిల్లా ప్రజా పరిషత్ వేసిన కమిటి ఆగస్టు 91న అంటే దాదాపు సంవత్సరం తరువాత కొన్ని ఐటెమ్స్ కలెక్టర్ అధ్యక్షతన పరిశీలన చేసింది. ఇందులో ఇందాక చెప్పినట్లుగా రింగ్స్, ఫుట్‌బాల్స్. వాలీ బాల్, రబ్బర్ బాల్స్, స్కిపింగ్ రోప్ వంటివి కొన్ని ఐటెమ్స్ ఉన్నాయి.

శ్రీ పి. నాగేశ్వరరావు (ఖమ్మం):- రూ. 20 లక్షలకు సంబంధించిన వ్యవహారం గురించి అడిగితే ఫుట్ బాల్, వాలీ బాల్స్ అంటున్నారు. ఇవి ఎన్ని కొంటే రూ 20 లక్షలు అవుతుంది? 1.10.90న కొనుగోలు చేశారన్నారు. 1991లో జిల్లా ప్రజాపరిషత్ కమిటీ వేశారన్నారు. ప్రయిమాఫేస్ ఉంటేను కమిటీ వేస్తారు. కమిటీ రిపోర్టును సభలో పెడతారా? ఏమి నిర్ధారణ అయింది. క్రింది స్థాయిలో దుర్వినియోగం జరిగింది. కమిటీ వేశారు ఇది వాస్తవం అవునా కాదా? రిపోర్టు ఉంటే పెట్టమనండి. ఉన్నతాధికారితో ఎంక్వయిరి చేయించమని అడుగుతున్నాము.

డా.పి.వి. రంగారావు.- అభ్యంతరం లేదు. ఎవరినీ షీల్డ్ చేసే అవసరం లేదు. నాగేశ్వరరావుగారు చెప్పింది సబబుగా ఉంటే తప్పకుండా ఒప్పుకుంటాము జిల్లా ప్రజాపరిషత్ కమిటీ వెళ్లి ఆ సామగ్రిని పరిశీలించిన తరువాత ఆ సంవత్సరం కాలంలో కొన్ని ఐటెమ్స్ చెడిపోయే అవకాశం ఉన్నాయి అని చెప్పింది.

శ్రీ పి. నాగేశ్వరరావు:- రూ. 20 లక్షలలో ఎంత విలువ గల సామాను చెడిపోయింది. సమగ్రంగా తెలిస్తే చెప్పమనండి ప్రతివాడూ సామను చెడిపోయిందనే చెబుతారు. ఎంక్వయిరీకి వేశారు సబ్ కమిటీ నిర్ధారణకు వస్తుంది కదా? ఎంత విలువ గల సామాను చెడిపోయింది?

డా. పి.వి. రంగారావు.- దాదాపు రూ 70 లక్షల విలువ గల సామాను 300 పాఠశాలలకు కృష్ణాజిల్లాకు గాను కొనడం జరిగింది అందులో 11 ఐటెమ్స్ చెడిపోయినట్లు జిల్లా ప్రజాపరిషత్ కమిటీ వారు రిపోర్టు ఇచ్చారు. దాని మీద ఎంక్వయిరీ చేసి రిపోర్టు పంపాలని ఆర్.జె.డి.ని డి.ఇ.వోకు, కలెక్టరుకు రిమార్క్స్ పంపాలని చెప్పాము. వాటి ఆధారంగా వారు చెప్పిందేమంటే, జిల్లా ప్రజాపరిషత్ వేసిన కమిటీ రిపోర్టు మీద కొన్ని వాటిలో 11 ఐటెమ్స్ కాలాన్ని బట్టి చెడిపోయే వస్తువులు కనుక ఒక సంవత్సరం తరువాత రింగ్స్, వాలీబాల్స్, మిగతా చిన్న చిన్న సామాను చెడిపోయిందన్నారు మొత్తం విలువ రూ. 12 లక్షలు మాత్రమే. వాటి విలువే రూ 12 లక్షలయితే రూ. 20 లక్షల కుంభకోణం ఉండే అవకాశం లేదు.

శ్రీ పి. నాగేశ్వరరావు:- రూ. 20 లక్షలు కాకపోవచ్చు. రూ. 12 లక్షలు ఉంటే రూ. 12 లక్షలయినా చెడిపోతే ఫరవాలేదా?

మిస్టర్ స్పీకర్:- మంత్రిగారు చెప్పింది రూ. 12 లక్షల కుంభకోణం కూడా లేదని. ఖర్చయిన మాట వాస్తవం. కొంత చెడిపోయిందన్నారు.

శ్రీ పి. నాగేశ్వరరావు:- రూ. 12 లక్షల విలువ గలది చెడిపోయిందన్నారు. మీరు వాటిని షీల్డ్ చేయ్యకండి. ప్రభుత్వాన్ని రక్షించడం కాదు. మాకు మీరు రక్షణకు రావాలి వారే ఒప్పుకున్నారు. రూ. 20 లక్షలు కాదు రూ. 12 లక్షలు అన్నారు. సరే. ఒప్పుకున్నాం. మొత్తం రూ. 70 లక్షల విలువ గల సామాను కొన్నారుట. అందుకు సంబంధించిన నివేదిక మా వద్ద పెడితే సరిపోతుంది. లేదా ఫ్రెష్ ఎంక్వయిరీ వేయమనండి. ఇంకా మాకు డౌట్స్ ఉన్నాయి.

డా వి.వి. రంగారావు:– మాకు అభ్యంతరం లేదు. ఎవరినీ షీల్డ్ చేసే అవసరం లేదు. తప్పకుండా వారు చెప్పినట్లుగా సీనియర్ ఐ.ఎ.ఎస్. ఆఫీసర్‌తో ఎంక్వయిరీ చేయిస్తాను.

శ్రీ సి. నర్సిరెడ్డి (మక్తల్):– రూ. 70 లక్షల విలువగల సామాను కొన్నట్లు చెప్పారు. కాని వాటిని రెండు, మూడు సంవత్సరాలు అట్లాగే పెట్టారు. రెండు సవత్సరాల తరువాత చూస్తే, కొంత సామాను పాడయి ఉంది. కాని గదిలో పెట్టడమా? వాటిని ఉపయోగించరా? ఎందుకు వాటిని 300 పాఠశాలలకు పంచలేదు? దీనికి ఎవరు బాధ్యత వహిస్తారు? ఈ నష్టానికి బాధ్యులెవరు? ఇటువంటి అడ్మినిస్ట్రేటివ్ ల్యాప్సెస్ చాలా ఉన్నాయి. లక్షల రూపాయలు పెట్టి, ప్రభుత్వం సామాను కొని దానిని ఉపయోగించకుండా పోతే అందుకు బాధ్యులెవరు? వారి పైన ఏదయినా చర్య తీసుకోవాలి. లేకపోతే ఇదే మామూలు అవుతుంది. ఈ విధంగా నిర్లక్ష్యం చేసిన వారిపై ఎం చర్య తీసుకుంటారు? అసలు ఎవరు అన్నది కనుక్కున్నారా?

9.00 ఉ. డాక్టర్. వి.వి. రంగారావు:– అధ్యక్షా, 310 పాఠశాలల్లో ఈ సామాగ్రిని కొనుగోలు చేసిన తరువాత ఏదో జిల్లా కేంద్రంలోను, మండల్ కేంద్రంలోనో పెట్టలేదు. 310 పాఠశాలలకు వీటిని పూర్తిగా పంపిణీ చేయడం జరిగింది. ఏదయినా కొంత కాలం ఆడితే పాడయిపోవడం సహజం. ఉదాహరణకు ఒక రింగ్ వుంటే 15 రోజులు ఆడిన తరువాత ఇలా పట్టుకోగానే విరిగిపోతుంది. అది సహజం. కాకపోతే వారి అనుమానాన్ని నివృత్తి చేయడం కోసం తప్పకుండా ఒక ఉన్నత అధికారి చేత విచారణ చేయించి బాధ్యులయిన వారి మీద తప్పకుండా చర్య తీసుకోవడం జరుగుతుంది. ప్రభుత్వం వారిని కాపాడవలసిన అవసరం లేదు.

శ్రీ పి. నాగేశ్వరరావు:– నివేదిక వచ్చిన తరువాత సభా సమక్షంలో వుంచాలి.

డాక్టర్ వి.వి. రంగారావు:– ఈ విషయంలో ప్రభుత్వం దగ్గర దాచుకోవలసిన అవసరం లేదు. ఐ.ఎ.ఎస్. అధికారి రిపోర్టు వచ్చిన తరువాత తప్పకుండా వారి అభ్యర్థనను పరిశీలిస్తాము

## కుటీరజ్యోతి కార్యక్రమం

52—

*5234–సర్వశ్రీ ఆర్. రవీంద్రనాథరెడ్డి (అలంపూర్), జి. ముకుందరెడ్డి (పెద్దపల్లి):– ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) దారిద్ర్యరేఖకు దిగువనున్న ప్రజల నిమిత్తం భారత ఆర్.ఇ.సి. వారు ప్రతిలబ్ధిదారునికి రూ. 238 చొప్పున కుటీరజ్యోతి కార్యక్రమం క్రింద రాష్ట్ర విద్యుచ్ఛక్తి మండలికి గ్రాంట్లును సమకూర్చిన విషయం వాస్తవమేనా; అయినచో ఇంతవరకు సదరు కార్యక్రమం క్రింద ఎంత మొత్తం అందినది; ఎన్ని విద్యుచ్ఛక్తి కనెక్షన్లు ఇచ్చారు;

(అ) ప్రతి కనెక్షనుకు సర్వీసు ఛార్జీల క్రింద రూ. 5/– లను ఆర్.ఇ.సి.వారు మినహాయించుకున్న విషయం కూడా వాస్తవమేనా; అయినచో, ఎంత మొత్తమును, ఎందు నిమిత్తం మినహాయించుకున్నారు;

(ఇ) సదరు మినహాయింపు మొత్తములో సుమారు 30,000 క్రొత్త కనెక్షన్లను ఈయ వీలున్నదిగావున సదరు మొత్తాన్ని విడుదల చేయుటకు ఆర్.ఇ.సి.ని ఆదేశించవలసిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని రాష్ట్ర ప్రభుత్వం కోరుతుందా?

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:– (అ) కుటీర జ్యోతి పథకం 1988–89, 1989–90 లలో రెండు సంవత్సరాల కాలం పాటు అమలు జరపడమయింది. 1988–89 సంవత్సరంలో సర్వీసు ఒక్కంటికి రూ. 200/– ల రేటు వంతున గ్రాంటును సమకూర్చడం జరిగింది. 1989–90 సంవత్సరంలో సర్వీసు ఒక్కంటికి రూ. 220/– రేటు వంతున సమకూర్చడం మయింది. విడుదల చేసిన సర్వీసులు కల్పించిన గ్రాంట్లు ఈ క్రింది విధంగా వున్నాయి.

| | విడుదల చేసిన సర్వీసులు | సర్వీసు ఛార్జీలు మినహాయించుకున్న పిదప ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుత్ సంస్థకు సమకూర్చిన గ్రాంట్లు. |
|---|---|---|
| 1988–89 | 25,560 | రూ. 49.842 లక్షలు |
| 1989–90 | 32,000 | రూ. 68.800 లక్షలు |

(ఆ) అవునండీ. బోర్డు సమకూర్చిన కనెక్షన్లను పర్యవేక్షించడం/తనిఖీ పరీక్ష/పరిశీలించడం వంటి వాటి కోసం ఏకకాల సర్వీసు చార్జీలుగా సర్వీసు ఒక్కంటికి రూ. 5/– ల చొప్పున ఆర్.ఇ.సి. వసూలు చేసింది. గ్రాంట్లను సమకూర్చేప్పుడు ఆర్.ఇ.సి. రూ. 2.878 లక్షల మొత్తాన్ని మినహాయించుకున్నది.

(ఇ) లేదండీ. గ్రాంట్లను సమార్చడానికి సర్వీసు ఒక్కంటికి రూ. 5/– ల వంతున వసూలు చేయాలన్నది ఒక నిబంధన. ఆర్.ఇ.సి. కి కేంద్రప్రభుత్వం ఎటువంటి మొత్తాలను విడుదల చేయనందున ఈ పథకం కొనసాగింపును నిలిపి వేయడం జరిగింది.

డాక్టర్ ఆర్. రవీంద్రనాథ్‌రెడ్డి:– 'కుటీర జ్యోతి' ప్రోగ్రాం ఉద్దేశ్యం వీకర్ సెక్షన్ కాలనీలో ఇంటికి ఒక బల్బు' ఏర్పాటు చేసే ప్రోగ్రాం మంచిదే. ఇప్పటికీ గ్రామాలకు వెడితే మాకు 'కుటీర జ్యోతి' ప్రోగ్రాం అమలుచేయమని వీకర్ సెక్షన్ కాలనీ వాళ్ళు అడుగుతున్నారు. రెండు సంవత్సరములు కనెక్షన్స్ ఇచ్చినందువలన అది మంచి ప్రోగ్రాం అని ప్రజలలో నాటుకు పోయింది. ఈ ప్రోగ్రాం వలన చాలా కాలనీలలో ఇంటి కొక విద్యుత్ దీపం ఏర్పడింది. ఈ రెండు సంవత్సరాల కాలంలో మాత్రమే ఆర్.ఇ.సి. నిధులు విడుదల చేసి తరువాత మానివేయడం జరిగింది. దీని వలన వీకర్ సెక్షన్ కాలనీలకు

ఇంటికొక దీపం వెలిగించే కార్యక్రమం ఆగిపోయింది. కనుక ఆర్.ఇ.సి. దగ్గర నిధులు లేకపోయినప్పుడు రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకొని కేంద్రప్రభుత్వం పై ఒత్తిడి తీసుకు వచ్చి ఈ కార్యక్రమాన్ని కొనసాగించాలి. అటు కేంద్ర ప్రభుత్వం, ఇటు రాష్ట్ర ప్రభుత్వం వున్న టార్గెట్‌కన్నా రెండింతలు, మూడింతలు తీసుకోడానికి మూనుకుంటుందా?

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:– అధ్యక్షా, గౌరవసభ్యులు 'కుటీర జ్యోతి' కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యాలు, వాటి లాభాలు వ్యక్త పరచిన అభిప్రాయంతో నేను విభేదించడం లేదు. ఇది నూటికి నూరుపాళ్ళ సత్యం. ముఖ్యంగా హరిజన ఆదివాసి కుటుంబాలకు లాభం చేకూర్చాలనే ఉద్దేశ్యంతో ఇంటికొక బల్బు ఇవ్వాలనే ఉద్దేశ్యంతోనే సింగిల్ పాయింట్ లైట్ ప్రోగ్రాం క్రింద దీనిని చేపట్టడం జరిగింది. ఇది టోటల్‌గా కేంద్ర ప్రభుత్వం ఆదేశించిన గ్రాంటుల క్రింద చెపట్టబడినది. రెండు సంవత్సరాల వరకు పరిమితమయింది. తదనంతరం అక్కడ నిలుపుదల చేయడంతో ఈ కార్యక్రమాన్ని కూడా ఇక్కడ నిలుపుదల చేయడం అయిందని గౌరవ సభ్యుల దృష్టికి తెస్తున్నాను. వారికి బాగా తెలుసు. రాష్ట్రంలో 1980–81వ సంవత్సరం నుంచి ఇంటికొక దీపం అనే కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టడం జరిగింది. ఇంటికొకదీపం పథకం క్రింద దాదాపు 56,743 మంది హరిజనులకు. 1,794 మంది గిరిజనులకు అంటే మొత్తం 58, 537 మంది పేద కుటుంబాలకు వీలు కల్పించే ఉద్దేశ్యంతో ఇంటికి ఒక దీపం పథకాన్ని అమలుపరచడం జరిగింది. ఆ స్కీమును 1986వ సంవత్సరం నుంచి నిలిపి వేయడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం తిరిగి ఎక్కడి నుంచి సహాయం లేకున్నా దీనిని చేపట్టాలని కోరారు. కోరిక అయితే సమంజసమయినదే. కానీ నిధుల యొక్క కొరత వున్నది. దానిని, సభ్యులు చేసిన సూచనను దృష్టిలో పెట్టుకుని పరిశీలించడం జరుగుతుంది.

10 శ్రీ జి. ముకుందరెడ్డి:– అధ్యక్షా, ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం ప్రతి శాసన సభ్యుడికి ప్రతి మండలానికి కొన్ని వీకర్ సెక్షన్స్ కాలనీస్‌ను ఆప్షన్ ప్రకారం తీసుకుంటున్నది. వాటిలో 'కుటీర జ్యోతి' పథకం క్రింద తీసుకుంటే ఖర్చు తగ్గే అవకాశం ఉంది. ఆ విధంగా కార్యక్రమం ప్రవేశపెడతారా? దీని వల్ల చాలా వీకర్ సెక్షన్స్ కాలనీస్‌కు ప్రయోజనకరంగా ఉంటుంది కనుక మేము ఐడింటిఫై చేసిన కాలనీలలో ఒకటి, రెండు కాలనీస్‌ను ప్రతి మండలానికి ఆ విధంగా తీసుకునే అవకాశం ఉందా?

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:– గౌరవసభ్యులు చెప్పినట్లుగా శాసనసభ్యుని కోరిన మేరకు మండలంలో రెండు కాలనీస్‌ను సెలెక్టు చేయమని కోరాము. ఆ ఉత్తరాలు వారికి అందే ఉంటాయి. రెండింటి కోసం ఆల్‌రెడీ ఆర్డర్స్ ఇచ్చాము. 'ఇంటింటికి దీపం' గురించి చెప్పాను. అన్ని కాలనీస్‌ను ఎలక్ట్రిఫికేషన్ చేయాలనే ఉంది. అయితే ఎలక్ట్రిసిటీ బోర్డు ఆర్థిక పరిస్థితి దృష్ట్యా ఆలోచించి చెయ్యాలి. పరిశీలిస్తున్నాము. చెయ్యకూడదని కానీ చెయ్యాలని కానీ నిర్ణయం ఏమీ ఇంకా చెయ్యలేదు. పరిశీలిస్తున్నామని మనవి చేస్తున్నాను.

శ్రీ డి. రాజగోపాల్:– ఈ కుటీర జ్యోతి పథకం ఎస్.సి., ఎస్.టి., లకు చాలా బాగుంది. ఈ కార్యక్రమాన్ని పూర్తి కేంద్ర ప్రభుత్వ గ్రాంట్లతో చేస్తున్నారా? లేక రాష్ట్ర ప్రభుత్వం బడ్జెటు నుంచి కొంతయినా ఇస్తున్నారా?

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- ఆల్‌రెడి చెప్పాను.

శ్రీ ఎం. ఓంకార్:- ఎం.ఎల్.ఎలకు ఇచ్చే కోటాతో దీనిని ముడిపెట్టరాదు. ఇంటింటి దీపం స్కీము ఆగిపోయినా గ్రామాలలో హరిజన వాడలలో, గిరిజన వాడలలో కానీ ఇతర చోట్ల వీధి దీపాలు లేని చోట వెయ్యాలంటే లైట్ ఛార్జెస్ గ్రామ పంచాయతీల్ను లేదా ఇంటి యజమానులు భరిస్తే చేస్తామని ఉంది. దీని వల్ల ఎలక్ట్రిఫికేషన్ ఆగిపోయింది. గతంలో ఉన్నట్లుగానే డిపార్ట్‌మెంట్ పరంగా చేస్తారా?

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- ఎం.ఎల్.ఎల కోటా క్రింద రెండు కాలనీస్ చొప్పున గుర్తించమని చెప్పాము. ఆ రెండూ ఎలక్ట్రిఫికేషన్ చేస్తాము. స్ట్రీట్‌లైట్స్ ఇస్తాము. ఇంటింటికీ దీపం అవసరమే. కాదనను. కానీ కొన్ని నియమనిబంధనలు ఉన్నాయి. వాటికి లోబడి వ్యవహరించాలి. వారి అభ్యర్థనను దృష్టిలో పెట్టుకుని బోర్డు పరిశీలిస్తుంది. ఏ పద్ధతిలో చేయాలనే దానిలో ఒక రకమైన నిర్ణయానికి వచ్చేందుకు జాగ్రత్తగా పరిశీలిస్తున్నాము.

శ్రీ ఎం. ఓంకార్:- ఎం.ఎల్.ఎ.లకు ఇంత వరకూ రెండు గ్రామాలకు ఎలక్ట్రిఫికేషన్ ఇవ్వడానికి ఉంది. ఇందులోనే ఇముడ్చుకుంటున్నారా? అడిషినల్‌గా ఇస్తారా?

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- అడిషినల్‌గా కూడా ఇస్తాము.

శ్రీ పి. పురుషోత్తమరావు (సిరిపూర్):- కుటీర జ్యోతి ప్రోగ్రాం ఉన్నప్పుడు కొందరు వీకర్ సెక్షన్స్ వారు రూ. 25 కు డి.డి. కట్టారు కరెంటు వస్తుందని. స్కీము నిలిపేశారు. ఆ డబ్బు డిపార్ట్‌మెంట్ వారు వాపస్ చేస్తామన్నారు. అటువంటి కేసులను మన రాష్ట్రప్రభుత్వం టేకప్ చెయ్యాలి. పెండింగ్ అప్లికేషన్స్ ఉన్న వారికయినా ఈ ప్రోగ్రాం అమలు చేస్తే బాగుంటుంది.

మిస్టర్ స్పీకర్:- మీ సలహా తీసుకోబడుతుంది.

## వెలుగోడు బ్యాలెన్సింగ్ రిజర్వాయరుకు తూమును నిర్మించుట

53-

*4019- శ్రీ కర్రా సుబ్బారెడ్డి (కోయిలకుంట్ల):- ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) కె.సి. కెనాల్ ఆయకట్టును ఆదుకొనడానికై గాలేరు నదిలోనికి నీటిని వదలుటకు వెలుగోడు బ్యాలెన్సింగ్ రిజర్వాయరుకు తూమును నిర్మించుటకు ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నదా;

(ఆ) ఐనచో, ఆ తూము శక్తి ఎంత; గాలేరు నదిలోకి ఎంత పరిమాణంగల నీరు వదలటానికి వీలవుతుంది?

ముఖ్యమంత్రి తరఫున వైద్య ఆరోగ్యశాఖా మంత్రి (శ్రీ కె. రోశయ్య):- (అ) లేదండీ, అయితే, తెలుగుగంగ ప్రాజెక్టు ప్రధాన కాలువ హెడ్ రీచ్‌లో ఒక తూమును ఏర్పాటు చేయడం కోసం ప్రభుత్వం ఉత్తరువు చేసింది. కర్నూలు కడప కాలువ ఆయకట్టు దార్ల దిగువ తీర భూమి హక్కుల అవసరాలను తీర్చడానికి కర్నూలు కడప కాలువ ద్వారా వెలుగోడు బ్యాలెన్సింగు రిజర్వాయరు నుండి నీరు సరఫరా చేయడం కాని ఈ తూమును ఉద్దేశించడమయింది.

(ఆ) తెలుగుదంగ ప్రాజెక్టు ప్రధాన కాలువ తూము సామర్థ్యం 1.3 శతకోటి ఘనపు అడుగులు. ఈ నీటిని గాలేరు నదిలకి వదలడమవుతుంది.

శ్రీ కె. సుబ్బారెడ్డి:- అధ్యక్షా, మంత్రిగారు సమాధానంలో 'లేదు' అని అన్నారు. చదివిన జవాబులో మేము వేసిన ప్రశ్నకు అంగీకరించినట్లు ఉంది.

శ్రీ కె. రోశయ్య:- లేదు అనడంలో వెలుగోడు బ్యాలెన్సింగ్ రిజర్వాయరు నుంచి ఇటువంటి స్లూయిస్ ఉందా అంటే అక్కడ నుంచి లేదు అన్నాను. కొంత దూరం పోయిన తరువాత ఉందన్నాము.

శ్రీ కె. సుబ్బారెడ్డి:- హెడ్ రీచ్ కూడా పార్టు ఆఫ్ వెలుగోడు రిజర్వాయరు కాదా? వెలుగోడు రిజర్వాయర్ లెవెల్ ఎంత? స్లూయిస్ కడతామంటున్నారు. ఫాల్ లెవెల్ ఎంత? ఈ తూము ద్వారా ఎంత నీరు పారే అవకాశం ఉంది.

శ్రీ కె. రోశయ్య:- 1.3 టి.ఎం.సి. వాటర్ వస్తుంది. అందులో 1 టి.ఎం.సి. రైపేరియన్ రైట్స్ అనుభవిస్తున్న రైతులకు వ్యవసాయ పనులకు ఉపయోగిస్తుంది. .3 టి.ఎం.సి నీరు నంద్యాలకు నీటి సరఫరాకు ఉపయోగిస్తుంది. Proposals of the C.E., T.G.P. Cuddapah were examined and orders have been issued. ఎగ్జాక్ట్‌గా ఏ లెవెల్ వద్ద అన్నది నా వద్ద వివరం లేదు. ఆ సమాచారం పంపుతాను.

శ్రీ కె. విద్యాధరరావు:- ఫుల్ రిజర్వాయర్ కెపాసిటీ ఎంత? ఎఫ్.ఆర్.ఎల్. ఎంత? తూము టేకాఫ్ లెవెల్ ఎంత?

శ్రీ కె. రోశయ్య:- లెవెల్స్ వివరాలు నా వద్ద లేవు. తరువాత అంద చేస్తాను.

శ్రీ బి. వెంకటేశ్వరరావు (మధిర):- వెలుగోడు బ్యాలెన్సింగ్ రిజర్వాయరు తెలుగు గంగ పథకానికి నీరు సప్లయి చేసే దానిలో రాయలసీమ ప్రాంతానికి నీరు సప్లయి చేసే భాగంగా నిర్మించబడుతోంది. రూ. 100 కోట్లు ఖర్చు. ఈ నిర్మాణంలో చాలా అవకతవకలకు పాల్పడుతున్నారని, ప్రభుత్వ నియమ నిబంధనలు అమలు కావడం లేదని రైతులు అప్లికేషన్స్ ఇచ్చారా? ఇస్తే దానిప్తై విచారించారా? విచారిస్తే తెలిసినదేమిటి? చుట్టు ప్రక్కల గ్రామాల ప్రజలు భయపడుతున్నారు. తెగిపోతుందేమోనని భయపడుతున్నారు. కన్ సాలిడేషన్ సరిగ్గా లేదు. కాంట్రాక్టర్లు ఇంజనీర్లతో కుమ్మక్కయి చేస్తున్నారని అప్లికేషన్ పెట్టిన మాట వాస్తవమేనా? సమాధానం ఉంటే చెప్పమనండి. లేకపోతే లేదు.

శ్రీ కె. రోశయ్య:– సెపరేట్ క్వశ్చన్ వేస్తే కానీ చెప్పలేదు.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:– సమాధానం ప్రస్తుతం లేకున్నా కానీ మా ఆందోళనలో ప్రభుత్వం పాలుపంచుకోవాలి. అప్లికేషన్స్ మాకు కూడా ఇచ్చారు.

శ్రీ బి. ముద్దుకృష్ణమనాయుడు (పుత్తూరు):– శ్రీశైలం ప్రాజెక్టు నుంచి కె.సి. కెనాల్‌కు 10 టి.ఎం.సి. వాటర్ తీసుకుని – అదే విధంగా శ్రీశైలం ప్రాజెక్టుకు 10 టి.ఎం.సి. తుంగభద్ర డ్యాం హైలెవెల్ కెనాల్ నుంచి తీసుకోవాలని ప్రపోజల్ ఉంది. కర్నాటక ప్రభుత్వంతో సంప్రదింపులు జరుగుతున్నాయి. తుంగభద్ర హైలెవెల్ కెనాల్ నుంచి 10 టి.ఎం.సి తీసుకుని అనంతపూర్‌కు తెప్పించాలని ఎప్పటి నుంచో చర్చలు జరుగు తున్నాయి. కర్నాటక ప్రభుత్వంతో దీనిపై సి.ఎం. లెవెల్‌లో చర్చలు చేస్తారా?

శ్రీ కె. రోశయ్య:– ఈ ప్రశ్న పరిశీలిస్తే ప్రధానంగా వెలుగోడుకు ఇది పరిమితం. బ్యాలెన్సింగ్ రిజర్వాయరు నుంచి ఇది వరకు రైపేరియన్ రైట్స్ ఉన్న రైతులకు ఇబ్బంది లేకుండా ఏం చేయ్యాలనేదానిపై ఉంది. సెపరేట్ క్వశ్చన్ వేస్తే తప్పకుండా సమాధానం ఇస్తాను.

శ్రీ బి. ముద్దుకృష్ణమనాయుడు:– ఇది కె.సి. కెనాల్‌కు సంబంధించినది. కె.సి కెనాల్‌కు 10 టి.ఎం.సి. సబ్‌స్టిట్యూట్ చేయాలని ప్రభుత్వ ఉద్దేశము. ఇందాక వెంకటేశ్వర రావుగారు మాట్లాడుతూవెలుగోడు రిజర్వాయరు పనులకు సంబంధించి కన్సాలిడేషన్ సరిగ్గా లేదని అడిగితే సెపరేట్ క్వశ్చన్ వేయమన్నారు. తెగిపోయే ప్రమాదం ఉందని ఆందోళన చెందుతున్నారని అడిగారు. వందలాది గ్రామాలు కొట్టుకుపోయే అవకాశం ఉంది. పేపర్లలో కూడా వచ్చింది.

శ్రీ కె. రోశయ్య:– నేను సర్వజ్ఞుడిని కాను. పేపర్లలో వచ్చిన ప్రతి విషయానికి చూడకుండా చెప్పలేను. ముద్దుకృష్ణమనాయుడుగారి ప్రశ్న చూడండి.

## వివరణ నిమిత్తం కోరిన అంశం:
## – ప్రశ్న నెం. 54(6770) వాయిదా పడడం గురించి

మిస్టర్ స్పీకర్:– క్వశ్చన్ నెంబరు 54(6770) ఈజ్ పోస్ట్‌పోన్డ్ ఆన్ ది రెక్వెస్ట్ 9.20 ఉ.
ఆఫ్ మిస్టర్ ఎం. ఓంకార్, ఏ. నరేంద్ర, బి. బాల్‌రెడ్డి, టి. రాజేశ్వరరావు...

(ఇంటరప్షన్)

మీరు కూర్చోండి. ఇప్పుడు ఏమైంది? వాళ్ళు రిక్వెస్ట్ చేసారు పోస్ట్‌పోన్ చేయమని ఫస్ట్ పేరు మీద. మరి మీరు కూర్చోండి. మీరు కొద్దిగా ఓపిక పడతారా? యూడోంట్ లైక్ టు రిజ్యూమ్. మాధవరెడ్డి మీ పేరు లేదు కూర్చోండి. మీరు కొంచెము వింటారా. పోస్ట్‌పోన్ కాకుంటే మనం సమాధానం చెబుతాము. అయ్యా మీ సీట్లలో మీరు కూర్చోండి. నేను

చెప్పింది వినండి. దాని మీద మిమ్మల్ని సమాధానం అడుగుతాను. మీరు అడుగనివ్వరు, చెప్పనివ్వరు. మీరు అన్నదే పట్టు అనకండి. అయ్యా మీ చోట్ల మీరు కూర్చోండి. బాగుంటుంది. ఇప్పుడు ఈ క్వశ్చన్ ఫస్ట్ పేరు మీద ఉన్నప్పటికీ, రెండవ పేరు ఉన్న వారు రిక్వెస్ట్ చేస్తే పోస్ట్‌పోన్ చేసే అధికారం ఉంది. పోస్ట్‌పోన్ చేసుకోవచ్చు. ఐ హావ్ నో అబ్జెక్షన్, ఇఫ్ మినిస్టర్ ఆన్సర్స్.

(తెలుగుదేశం పార్టీ గౌరవ సభ్యులు ఒకసారిగా మాట్లాడడానికి ప్రయత్నించారు)

వాళ్లు పోస్ట్‌పోన్ చేయమన్నారు. వారి ఇన్‌ఫర్మేషన్ ఏమిటో.... నరేంద్రగారు....

(ఇంటరప్షన్)

నో, నో. ఐ విల్ ఆస్క్ హిమ్ ఫస్ట్. నేను మిమ్మల్ని కాదు వాళ్లను అడగాలి ఎందుకు పోస్ట్‌పోన్ అని. ఐ ఆస్క్ మిస్టర్ నరేంద్ర.

శ్రీ కె. విద్యాధరరావు:– సార్ పాయింట్ ఆఫ్ ఆర్డర్.

మిస్టర్ స్పీకర్:– మీ అందరికీ ఒక పుస్తకం పంపుతాను రూల్స్‌ది.

(మిస్టర్ ఓంకార్ ఈజ్ ఆన్ హిజ్ లెగ్స్)

ఐ హావ్ నాట్ ఆస్క్‌డ్ మిస్టర్ ఓంకార్. ప్లీజ్ టేక్ యువర్ సీట్.

శ్రీ ఏ. మాధవరెడ్డి (భోన్గిర్):– ప్రభుత్వం ఎందుకు భయపడుతున్నది సార్.

శ్రీ ఎం. ఓంకార్.– సార్ ఈ దురభిప్రాయము రాకూడదు ఈ హౌస్‌కి. ఇప్పుడు సమస్య ఏమిటంటే మేము ఇక్కడకు రాగానే ప్రశ్న చూసుకొంటే ఏది అయితే ఈ ఫీజు వసూలు విషయంలో ఏమ్మైనా నిర్ణయం జరిగిందా అన్నది మేయిన్ సారాంశం ఈ ప్రశ్నది. దాంట్లో మాకు ఇచ్చిన జవాబులో 3(ఎ) క్రింద ప్రతిపాదించిన నియమావళి ఇంకా ప్రభుత్వ పరిశీలనలో ఉంది అన్నారు. ఇప్పుడు అయితే దాని మీద రూల్స్ ఫ్రేమ్ చేయలేదు. అటువంటప్పుడు చర్చ జరపడంలో పెద్ద ఉపయోగం ఉండదు. కనీసం అవునో కాదో అని అనిపించుకోకుండా వాయిదా చేసినట్లయితే సమాచారం వస్తుంది. ఆ పార్టీ, ఈ పార్టీ అనకుండా అన్ని పక్షాల నాయకులను పిలిచి వారి అభిప్రాయాలను కూడ తీసుకొంటే దాని వల్ల అప్పుడు మా అభిప్రాయాలు చెప్పి, కాస్త న్యాయం చేయడానికి వీలు ఉంటుందని ఉద్దేశ్యంతో పోస్ట్‌పోన్ చేయాలని కోరాము.

(ఇంటరప్షన్)

మిస్టర్ స్పీకర్:– వారిఅభిప్రాయము చెప్పే అధికారం లేదా?

శ్రీ యం. ఓంకార్:– అయితే అదే సమయంలో మిగతా సభ్యులందరి వైపు నుండి నేను హక్కులు కోరడం లేదు. లేక వాళ్ళందరి తరఫున నేను వాయిదా కోరడం లేదు. ఎవరి హక్కులు వారికి ఉంటాయి.

మిస్టర్ స్పీకర్:– మిస్టర్ నరేంద్ర.....

శ్రీ యం. నర్సింహులు (ఆలేరు):– సార్ ఇందులో కూడ 50 శాతం సీట్లు అమ్ముకుంటే, మొత్తం ఈ రాష్ట్రాన్నే అమ్ముకొండి.

మిస్టర్ స్పీకర్:– మిమ్మల్ని నేను అడగలేదు. ఈ దుర్వినియోగం మంచిది కాదు. మీ అధికారాన్ని ఇట్లా దుర్వినియోగం చేయవద్దు. మిమ్మల్ని అడిగినప్పుడు మాట్లాడండి. మీ ఇష్టం వచ్చినప్పుడు మాట్లాడితే అందరూ మాట్లాడుతారు

(తెలుగుదేశం పార్టీ గౌరవ సభ్యులు ఒకేసారి మాట్లాడడానికి ప్రయత్నించారు)

మాధవరెడ్డి కూర్చోండి. మాధవరెడ్డి చేసినంత ఎవరు చేయరని అనిపిస్తుంది. నాకు తెలిసినంతలో ఈ డిప్యూటీ లీడర్లకు, లీడర్లకు అయింది కాని మీరు అర్థం చెప్పగా చేసు కొంటారో విచారం వ్యక్తం చేస్తున్నాను. నేను మిమ్మల్ని అడగులేదు. మీరు కూర్చోండి. ఇప్పుడైనా కొద్దిగా సౌమ్యం.....

(శ్రీమతి కె. ప్రతిభాభారతి (ఎచ్చెర్ల):– అధ్యక్షా...

మిస్టర్ స్పీకర్:– మీరు మంత్రి పదవి చేశారు. అన్ని రూల్స్ తెలుసు. నాకు అంటే తెలియదు. అడిగినప్పుడు మాట్లాడాలి. రూల్స్ తెలుసుకోవాలి.

శ్రీ ఏ. నరేంద్ర (హిమాయత్‌నగర్):– అధ్యక్షా, ప్రభుత్వం ఇచ్చినటువంటి సమాచారం సమగ్రంగా మాకు అందలేదు. కనుక దానిని కొద్దిగా పోస్ట్‌పోన్ చేసి; సవివర మైన ఇన్‌ఫర్మేషన్ వచ్చిన తరువాత చర్చించాలనే ఉద్దేశ్యంతో పోస్ట్‌పోన్‌మెంట్ అడిగాము తప్ప, హక్కులు అమ్మివేయడంగాని లేదా ప్రభుత్వానికి ఆ అధికారం ఇవ్వడానికిగాని మేము ఇక్కడకు రాలేదు. అవసరమయితే ఈ ప్రభుత్వాన్ని నిలదీయడానికి ఏమైనా చేయడానికి వెనుకాడబోమని, కాని ఎవరైనా ఆ విధంగా భావించినట్లయితే అది పొరపాటు అని, ప్రభుత్వం సమగ్రమైన సమాచారం పెట్టిన తరువాత డిసికషన్ చేస్తే బాగుంటుందని మేము అభిప్రాయపడుతున్నాము.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి (కోవూరు):– అధ్యక్షా....

మిస్టర్ స్పీకర్:– మీరు కూర్చోండి. వారు పోస్ట్‌పోన్ చేయమన్నారు.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి:– క్వశ్చన్ ఎందుకు పోస్ట్‌పోన్ చేయాలి సార్?

Mr. Speaker:- I have not allowed you. You have to speak with my permission.

శ్రీ కె. విద్యాధరరావు:- సార్ రూల్ 47 చూడండి. రూల్ 47 క్లియర్‌గా ఉంది. With the consent of the Member, the question can be postponed. బి.జె.పి. హాఫ్ సెంట్ ఏ క్వశ్చన్. ఓంకార్‌గారు పంపారు. తెలుగుదేశం వారు క్వశ్చన్ పంపారు. Because it is the same question, you have linked it. ఒకే క్వశ్చన్ పోస్ట్ చేశారు. We did not want to postpone it. సార్ ఆల్ పార్టీస్ హావ్ సెంట్ ది సేమ్ క్వశ్చన్. మీరు ఒకే క్వశ్చన్‌గా పోస్ట్ చేశారు. మేము పోస్ట్ పోన్ చేయడానికి అంగీకరించము. మేము చర్చించాలి. మేము అడిగితే మీరు ఎట్లా పోస్ట్ పోన్ చేస్తారు? పార్టీ వాళ్ళు వేయవచ్చు. సార్ ఏజ్ ఏ మేయిన్ అపోజిషన్, వీ హావ్ సెంట్ ది క్వశ్చన్ వాయర్ధ్. యూ హావ్ లింక్డ్ అప్ విత్ ది అదర్స్. అన్యాయంగా మా క్వశ్చన్..

శ్రీ ఎ. నరేంద్ర:- అధ్యక్షా....

మిస్టర్ స్పీకర్:- వన్ మినిట్ నరేంద్ర... అడిగిన దాన్ని కూడ చెప్పనీయరు.

(ఇంటరప్షన్స్)

రఘుమారెడ్డి కూర్చోండి. విద్యాధరరావుగారికి తెలియదా? ఇప్పుడు విద్యాధరరావు... ఆ క్వశ్చన్ మీద నోటీస్ ఇస్తే పోస్ట్‌పోన్ చేయవచ్చును అని ఉంది. వాళ్ళు గనుక పోస్ట్‌పోన్ అడిగితే— On the very issue it has become a rule.

---

శ్రీ కె. విద్యాధరరావు:- సార్ మీరు ఏమి చెప్పారు. యూ హావ్ నాట్ ఆన్సర్డ్ మి. సార్ నా క్లారిఫికేషన్ మీరు చెప్పలేదు. Sir, a member may, by notice given at any time before the meeting for which his question has been placed on the list, withdraw his question with the consent of the Speaker or postpone it to a later day but....

(Interruptions)

దయచేసి వినండి. Three parties have send the same question. మీరు మూడు పార్టీల వారిని అడగండి. That does not mean, if one wants to postpone, it can be postponed.

మిస్టర్ స్పీకర్:- మిమ్మల్ని పార్టీ పేర్లు అడుగులేదు. ఫస్ట్ పేరు ఉన్న వారు క్వశ్చన్ పోస్ట్‌పోన్ అంటే ఇస్తాను.

శ్రీ కె· విద్యాధరరావు:- సార్ ఓంకార్‌గారి పేరే ఎందుకు ముందు వేయాలి· మా పేరు ఎందుకు వేయలేదు· Telugu Desam has also sent the question. It is mischief of the Secretary.

మిస్టర్ స్పీకర్:- యస్· నరేంద్ర·····

(ఇంటరప్షన్)

శ్రీ డి· శివరామరాజు:- అధ్యక్షా·····

మిస్టర్ స్పీకర్:- నేను మిమ్మల్ని అడుగలేదు· నరేంద్రను అడిగాను· నరేంద్రని మాట్లాడినీయండి· వారికి అధికారం లేదా ఆ పార్టీకి·

శ్రీ కె· విద్యాధరరావు:- సార్ మా ఆందోళన ఏమిటంటే ఈ 50 శాతం మేనేజ్‌మెంట్ కోటా క్రింద····

(ఇంటరప్షన్)

మిస్టర్ స్పీకర్:- యస్· నరేంద్ర·

శ్రీ ఏ· నరేంద్ర:- హౌజ్‌ను ఆర్డరులో పెట్టండి అధ్యక్షా·

మిస్టర్ స్పీకర్:- హౌజ్ ఎప్పుడు ఆర్డర్‌లో ఉంటుంది· అందరికీ తెలియాలి డిస్ప్యూట్ వేయొద్దని·

శ్రీ ఏ· నరేంద్ర:- సార్ గౌరవనీయులైన శ్రీనివాసులురెడ్డిగారు పెద్దవారు వారిని మేము చాల గౌరవిస్తాము· ***

(ఇంటరప్షన్)

***

మిస్టర్ స్పీకర్:- అందుకే నేను దీనిని అలా వేయలేదు· ఇట్ డజ్ నాట్ గో టుది రికార్డ్స్?

శ్రీ ఏ· నరేంద్ర:- మాకు ఎవరి దయాదాక్షిణ్యాలు అవసరం లేదండి· అధ్యక్షా· ఎవరి దయాదాక్షిణ్యాల మీద మేము రాజకీయాలలో బ్రతకడం లేదు· కాబట్టి అది మొత్తం కూడ వాపసు తీసుకొని శ్రీనివాసులురెడ్డిగారు సభకు క్షమాపణ చెప్పమని కోరుతున్నాను·

*** Expunged as ordered by the Chair.

పెద్దవారు అది మంచి సాంప్రదాయం కాదు. ఆ విధంగా అయినట్లయితే, అనేకమైనటువంటి ఆరోపణలు మేము కూడ చేయడానికి అవకాశము ఉంటుంది. అది సరైనటువంటి ఆరోపణ కాదు. దానిని వాపసు తీసుకోవాలని నేను కోరుతున్నాను. అధ్యక్షా మీరు చెప్పాలండి.

మిస్టర్ స్పీకర్:- నేను అలా చేయలేదు కనుక, వాటెవర్ హీ సెడ్, ఇట్ డజ్ నాట్ గో టు ది రికార్డ్స్.

శ్రీ ఏ. నరేంద్ర:- అట్లా కాదండి అధ్యక్షా... సభలో అందరూ విన్నారు. ముఖ్య మంత్రిగారి దయాదాక్షిణ్యాల మీద బ్రతుకవలసిన అవసరం లేదు. ఇది సరైనటువంటిది కాదు.

(ప్రతిపక్షాల వైపు నుంచి కొందరు గౌరవ సభ్యులు అధ్యక్షా, అధ్యక్షా అంటూ ప్రేక్షకుల గేలరీ వైపు చూపుతూ ఎవరో ఫోటో తీశారని గట్టిగా చెప్పారు)

9.30 ఉ. Smt. K. Pratibha Bharathi:- Sir, somebody has taken the snap.

Mr. Speaker:- I will look to it.

Sri Nallapareddi Srinivasul Reddi:- Sir, when you have already expunged from the records, the question for discussion on that does not arise.

మిస్టర్ స్పీకర్:- శ్రీనివాసులురెడ్డిగారూ, మన సభ్యులకు ఏదిపడితే అది మాట్లాడే అధికారం ఏది? మీకు రూల్సన్నీ తెలుసు. నేను మిమ్మల్ని ఏమీ అనలేదు. మీరలా అనకూడదు కదా.

Sri Nallapareddi Srinivasul Reddi:- Sir, as per rule 47, "A Member may, by notice given at any time before the meeting for which his question has been placed on the list...."

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- అధ్యక్షా, గౌరవసభ్యులకు బాగా తెలుసు. శాసన సభలో క్వశ్చన్సు వేసాక వాటిని పోస్టుపోన్ చేయమనిగాని, విత్‌డ్రా చేసుకోమనిగాని అడిగే హక్కు సభ్యులకు ఉందన్నది మళ్ళీ చెప్పవలసిన అవసరం లేదు. అందరికీ తెలుసు, వాళ్ళకి కూడ తెలుసు. నాకు అర్థం కావడం లేదు. రూల్ 47లో..

(అంతరాయం)

A Member as per rule 47 may be notice given at any time before the meeting for which his question has been placed on the list.

అధ్యక్షా, యిక్కడ గౌరవ సభ్యులు ఓంకార్‌గారు, మిగతా సభ్యులు ఎవరెవరైతే క్వశ్చను వేశారో... కొంతమంది వారికి వివరణ పూర్తిగా కావాలని.. వారికి రీజన్స్ వున్నాయి. రీజన్స్ గురించి పోస్టుపోన్ అడిగితే సభ్యుల హక్కును కాదనే హక్కు ఎవరికి వుంది? అధ్యక్షా, యిది ఎక్కడి పద్ధతి? నాకు అర్థం కావడం లేదు. ఇంతకు ముందు ఎన్నిసార్లు ఈ శాసనసభలో క్వశ్చన్లు పోస్టుపోన్ కాలేదు? నేనింతకు ముందు అపోజిషన్‌లో వుంటే మూడు రోజుల ముందు రూల్సుకి విరుద్ధంగా పోస్టుపోన్ చేయరాదని అంటే అప్పుడు యిక్కడ అధికారపక్షంలో వున్న ఆ పార్టీ ఆనాడు రూల్సు అన్నిటికీ తిలోదకాలిచ్చి చేయాలంటే ఆ రోజు స్పీకర్‌గారు రెస్క్యూకి వచ్చారు. ఈ రోజు రూల్సు ప్రకారం తమరు రెస్క్యూకి రావాలి అధ్యక్షా, క్వశ్చను పోస్టుపోన్ చేయించుకునే హక్కు సభ్యులకు ఉంది. ఎవరూ పారిపోవడం లేదు. ఎక్కడికీ పోవడం లేదు. నాలుగు రోజుల తర్వాత డేట్ ఫిక్స్ చేయండి. దానిమీద పెద్ద రాద్ధాంతం ఏమిటండి...

(ఇంటపర్షన్స్)

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు (కుప్పం):- అధ్యక్షా, నా మాట వినండి.

శ్రీ ఎ. నరేంద్ర:- రూల్సు ఫ్రేమ్ కాలేదు కాబట్టి రూల్సు ఫ్రేమ్ అయినాక క్వశ్చను మాట్లాడదాము అన్నాం అధ్యక్షా, మీరు రేపు పెడతారా, ఎల్లుండి పెడతారా అని అడగండి అధ్యక్షా. అయిపోయింది, చర్చదేనికి. ఈవేళ కాకపోతే రేపు మాట్లాడతాము. ఈ ప్రశ్న వదిలేదీ లేదు కదా.

మిస్టర్ స్పీకర్:- పోస్టుపోన్ చేసినపుడు రెండోనాడు పెట్టవచ్చు. తప్పేం లేదు. నాకు తెల్సిన రూలులో పోస్టుపోన్ చేసి తర్వాత పెట్టవచ్చు. నా పోస్టుపోన్ చేసే అధికారాన్ని ఎవరూ క్వశ్చను చేయకూడదు.

(ఇంటరప్షన్)

మీకు మొత్తం రూలు తెలుసును. తెలియని వాళ్లకు చెప్పనివ్వండి.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- అధ్యక్షా, ఈ క్వశ్చను మేము కూడ వేశాము సార్. అంతేకాకుండా ముఖ్యమైన సమాచారం. ఇంకా రూల్సు ఫ్రేమ్ చేయడం లేదు అన్నారు.

మిస్టర్ స్పీకర్:- ఎవరన్నారు?

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- విద్యామంత్రిగారు సమాధానం యిచ్చారు సార్. అందులో ఏం చెప్పారంటే.. కామన్ ప్రవేశ పరీక్షలో ఉత్తీర్ణులైనవారిలో. మొత్తం

సీట్లలో సగం సీట్లు తమ యిష్టానుసారం భర్తీ చేయడానికి ప్రైవేటు సంస్థల యాజమాన్యాలకు 1983 ఆంధ్రప్రదేశ్ విద్యాసంస్థల్లో ప్రవేశ క్రమబద్ధీకరణ కాపిటేషను రుసుము నిమిత్తం చట్టం 92.. 125 చట్టంలోని 3(ఎ) విభాగం వీలు కల్పిస్తుందని చెప్పి. 3(ఎ) విభాగం గురించి ప్రతిపాదించిన నియమావళి యింకా ప్రభుత్వ పరిశీలనలో వుంది. అని నిన్న కోర్టులో అడ్వకేట్ జనరల్ ఒప్పుకున్నారు సార్. కొంతమంది ఒప్పుకున్నారు. కోనేరు లక్ష్మయ్య కాలేజీలో యిప్పటికి 50 శాతం మేనేజిమెంటుకోటా ఫిల్అప్ చేశారు. అప్పటికే అయిపోయినాయి. అంటే వీళ్ళ ఉద్దేశం పెండింగు పెట్టి రాబోయే రోజులలో ఈ 50 శాతం ఫిలప్ చేయబోతున్నారు. ఇది చాలా దారుణమని మీకు తెలియజేస్తున్నాను. హైకోర్టులో జస్టిస్ నాయర్‌గారు ఒకమాట అడిగారు. మొత్తం అన్ని కాలేజీలలోనూ మీరు ఫిలప్ చేస్తున్నారా అని. ఇన్ఫర్మేషన్ యివ్వమని గవర్నమెంటుని ఆదేశించారు. ***

Mr. Speaker:- Nothing will go into the Records like that.

(అంతరాయం)

నో .... నో.... క్వశ్చన్ వేయవద్దంటే తప్పు. క్వశ్చన్ వేసి పోస్టు పోన్ అడిగి మళ్ళీ తర్వాత వెయ్యమంటే తప్పేముంది? ఇది తప్పులేదు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- ఇది తప్పించుకోడానికి, పారిపోడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తోంది అధ్యక్షా. They are running away. That is this Sir?

Mr. Speaker:- Rule is rule.

(అంతరాయం)

శ్రీ ఎన్.టి. రామారావు:- అధ్యక్షా, మాది మేజర్ అపోజిషన్. మేము క్వశ్చన్ ముందు పంపించాము. మాకు అనుమానం వచ్చినపుడు తీర్చుకోవాలి దానిని. మీరు క్వశ్చను తెప్పించి చూడండి. మేము ముందు యిచ్చాము. ఈ విధంగా అవకతవకలు జరుపుతూ విద్యను అమ్ముకుంటున్నారని చెప్పినా కూడా మీరు ప్రాధాన్యత యివ్వకుండా పోస్టుపోన్ చేస్తున్నారేమిటి? ఎందుకండీ ప్రజలను దోస్తారు? ఎందుకండీ అమాయకులను ఈ విధంగా బాధపెడతారు? ఎందుకండీ మేనేజిమెంటు కోటా యిస్తున్నారు? అయాం సారీ. మాకు అవకాశం యివ్వాలి. ఎవరు ముందు పంపించారో చెప్పండి. దయచేసి చెప్పండి. కమాన్ గెట్ ద రికార్డ్స్.

శ్రీ ఎ. నరేంద్ర:- ఈ ప్రశ్నను వదిలే పరిస్థితే లేదు అధ్యక్షా. కొంత, పూర్తి సమాచారం లేదని ప్రభుత్వం వారు సమాధానం చెప్పారు కాబట్టి పోస్టుపోన్ చేయమని అడుగుతున్నాం. అధ్యక్షా.

*** Expunged as ordered by the Chair.

మిస్టర్ స్పీకర్:- ఎవరినీ అడిగే అభిలాష ఉండదు. నెక్స్టు పోస్టు ఎప్పుడంటే ఆ గ్రూపు వస్తే యిస్తానన్నాను.

(తెలుగుదేశం గౌరవ సభ్యుల నుండి అభ్యంతరం)

వారిని కూడ మాట్లాడనివ్వండి. నిన్న అన్నాను. మీ 72 మంది ఒకసారి లేవకుండా వారికి కూడ అవకాశం యివ్వండి. మీరు లీడర్ ఆఫ్ది అపోజిషనుకు రిగార్డ్సు యివ్వాలి. అందుకే యిస్తున్నాను.

శ్రీ ఎ. నరేంద్ర:- మేము ప్రశ్న వేసిన తర్వాత వచ్చినటువంటి సమాధానం ప్రభుత్వ పరిశీలనలో వుంది. అది వెంటనే మీకు తెలియజేస్తామని అన్నారు. ప్రభుత్వ పరిశీలనలో వున్న ఆ విషయం మాకు వెంటనే అందజేస్తే దానిమీద చర్చకు అవకాశం ఉంటుంది కనుక ఈ ప్రశ్నను....

(అంతరాయం)

నా అభిప్రాయం చెప్పనివ్వండి.

మిస్టర్ స్పీకర్:- ఆయన అభిప్రాయం చెబుతున్నారు. ఈ దేశంలో అభిప్రాయం చెప్పే అధికారం లేదా? ఆయనకు అధికారం ఉంది.

(అంతరాయం)

ఈ ప్రశ్నఉ రెండు మూడు రోజులలో...

(తెలుగుదేశం గౌరవ సభ్యుల నుంచి అభ్యంతరం)

మిస్టర్ స్పీకర్:- మిమ్ముల్లను మాట్లాడనిచ్చే ప్రశ్నే లేదు. ముద్దు కృష్ణమ నాయుడుగారూ రూల్స్ అండ్ రెగ్యులేషన్సు... Now I have asked Mr. Narendra to speak, I am going to next question.....

(తెలుగుదేశం గౌరవ సభ్యుల నుండి అభ్యంతరం)

ముందు వారిని మాట్లాడనివ్వండి. ఆయనను మాట్లాడనివ్వండి. ఆయనకు కూడా అధికారం 9.40 ఉంది. మీకు వారిని మాట్లాడనివ్వకుండా ఉండే అధికారం లేదండీ? నో. మీకు తెలిసిన ఉ. రూల్ వారికి తెలియదు కాబట్టి నాకు యిబ్బంది.

(అంతరాయం)

ముద్దుకృష్ణమనాయుడేనా అసెంబ్లీలో రూల్ చెప్పేది?

శ్రీ ఎ. మాధవరెడ్డి:– మీరు ఇంతసమయం ఎందుకు తీసుకుంటున్నారు?

శ్రీ బద్దం బాల్‌రెడ్డి (కార్వాన్):– అధ్యక్షా, మాధవరెడ్డిగారు ఎందుకు మాట్లాడు తున్నారు, మధ్యలో? వారికి ఏమి తెలుసని మాట్లాడుతున్నారు?

మిస్టర్ స్పీకర్:– మాధవరెడ్డిగారికి ఇంకా ఎన్నెన్నో విషయాలు తెలుసు.

శ్రీ ఎ. నరేంద్ర:– అధ్యక్షా, ఏ విషయంపైనయినా ఈ సభలో సభ్యుడికి మాట్లాడే హక్కు ఉంది. తమరు గౌరవసభాపతి. తమకు తెలియంది లేదు. ఎవరయినా సభ్యుడు తన అభిప్రాయాన్ని చెప్పే పూర్తి హక్కు ఈ సభలో ఉంది. దానిని కాదనడానికి మీకు బలం ఉందని ఒక్కసారే 50, 60 మంది లేచి నిలబడితే ఇక్కడ భయపడేవాళ్ళు ఎవరూ లేరు.

(చప్పట్లు)

దానిని వాళ్ళు అర్థం చేసుకోవాల్సి అవసరం ఉంది. వాళ్ళు సభలో ఎంత అరిచినా మేము కూడా నిలబడగలము. మేము కూడా మాట్లాడగలము. ఈ సభలో మాట్లాడడానికి అవకాశం వచ్చినప్పుడు మాట్లాడడానికి అవకాశం కలగజేయడం సభా సంప్రదాయం. ఇదేనా సభా మర్యాద. దయచేసి ఒకసారి మాట్లాడనివ్వండి.

(తెలుగుదేశం వారిని ఉద్దేశించి)

ఇందులో సీనియర్ మంత్రులు ఉన్నారు. విప్‌లు ఉన్నారు. అందరూ వున్నారు, మీకు తెలియంది కాదు సభా మర్యాద. దయచేసి మాట్లాడనివ్వండి.

(అంతరాయం)

నేను మనవి చేసేది ఏమిటంటే.....

మిస్టర్ స్పీకర్:– నన్ను మాట్లాడనివ్వకూడదని ఉన్నదా? సభ్యుల హక్కుల గురించి అందరూ తెలుసుకోవాలంటున్నారు. మాట్లాడనివ్వమంటున్నారు. ఇంకా ఆయనేమన్నారు.

శ్రీ ఎ. నరేంద్ర:– ఈ ప్రశ్న సరైన విధంగా సభలో పెట్టలేదు. కనుక రెండు మూడు రోజుల వ్యవధి తీసుకొని తరువాత దీనిని పోస్ట్ చేయండి ఈ ప్రశ్న ఈ విధంగా వదిలివేయడం కాకుండా రెండు మూడు రోజుల గురించి పోస్ట్‌పోన్ చేస్తారనుకున్నాము. ఈరోజు పోస్ట్ చేస్తారనుకున్నాను. కానీ, సమాచారం అందలేదు కనుక ఆ సమాచారం ఎప్పుడు అందజేస్తారు? ఎప్పుడు పోస్ట్ చేస్తారు తెలియజేయవలసిందిగా ఈ చర్చ జరుగు తోంది. దానిమీద ఇంత చర్చ అవసరం లేదు.

మిస్టర్ స్పీకర్:– ఈ సెషన్‌లో పోస్ట్‌పోన్‌మెంట్ అడిగి, ఈ వారంలో వేయమంటు న్నారు నేను ఎవరి అభిప్రాయం అడగడంలేదు. పోస్ట్‌పోన్‌మెంట్ వాళ్ళు అడుగుతున్నారంటే మీరేలేవారు.

శ్రీ కె. విద్యాధరరావు:- తమకు సూచనప్రాయంగా రూల్ 47 గురించి చెప్పడం జరిగింది. అధ్యక్షా. 47 చూడండి. Provided that a postponed question shall not be placed on the list until two clear days have expired from the time when the notice of the postponement has been received by the Secretary. Provided further that the member shall not seek postponement of his question on any of the lists of the last three days of the meeting. ఈ లిస్టు 3 రోజుల లోపల అడగకూడదు. మరి క్వశ్చన్ లిస్టు అయింది. ఆన్సర్ వచ్చింది. అంతేకాకుండా మీరు బి.ఎస్.సి అండర్‌స్టాండింగ్ ప్రకారం క్వశ్చన్స్ చేస్తున్నారు. మేము ముందే పంపాము, ఈ క్వశ్చన్. మేము ఈ క్వశ్చన్ ముందే పంపాము First of all, our question was received by the Legislature Secretariat. But, it has been tagged on to some other questions because of adjustment of posting of questions here. రెండవది అధ్యక్షా, నిన్న హైకోర్టులో జరిగిన చర్చ ఏమిటంటే కోనేరు లక్ష్మయ్య ఇంజనీరింగ్ కాలేజీలో ఎడ్మిషన్ తీసుకున్నారు. ఆన్సర్‌లో లేదని మీరు చెప్పారు. రూల్స్ ఫ్రేమ్ చేయలేదని చెప్పారుగానీ అక్కడ ఎడ్మిషన్స్ అయిపోయి నాయి. అంతా దొడ్డిదోవన జరుగుతోంది. రూల్స్ ఫ్రేమ్ చేయలేదని మాకు చెబుతున్నారు. ఎందుకంటే ఇది చాలా ముఖ్యమయిన అంశం అధ్యక్షా.

శ్రీ ఎ. నరేంద్ర:- ఆ మాట విత్‌డ్రా చేసుకోమనండి. *** ఏమిటండీ.

Mr. Speaker:- Vidyadhara Rao raised one thing. I will have to clarify. You cannot say like that. It will not go into the record.

(శ్రీ ఎ. నరేంద్రను ఉద్దేశించి)

వాళ్ళు కూర్చున్నారు. మీరు కూడా కూర్చోండి. నేను రికార్డుకు పోనివ్వను. *** అన్నమాటను రికార్డునుండి తీసివేస్తున్నాను. క్వశ్చన్ ఎవరిది మొదలు ఉన్నదీ తెప్పించ మన్నారు. క్వశ్చన్ ఎవరిది?

(అంతరాయం)

ఏమి సార్ ఇది ఏమి అర్థము. ప్రయత్నము చేస్తున్నారని అంటే నాకు అర్థం కావడం లేదు సార్. ఈనాడు ఆర్డరు ఇచ్చిన తరువాత పని చేయకపోతే ఈ హుకుమ్ ఎందుకు సార్? హౌస్‌కు అస్యూరెన్స్ యిచ్చిన తరువాత చేయకపోతే ఎట్లా? ఇదేమి సార్? కోసిస్ చేస్తున్నామని అంటే ఈయన వినకపోతే ఎట్లా సార్ మీరు చెప్పియ్యాలి సార్.

شری پی وی رنگا راؤ :۔ جب میں اس ایوان کو تیقن دیا ہوں تو اسپر عمل ہو جائیگا ۔ اور اگر آپ کوئی تکلیف محسوس کرتے ہیں تو آپ ایک پٹیشن دیں تو میں اسپر غور کرونگا ۔

శ్రీ సి. నర్సిరెడ్డి:– అధ్యక్షా, రాష్ట్రములో వ్యవసాయ బావులకు విద్యుత్ సరఫరాకు సంబంధించింది ఈ విషయం. సమరసింహారెడ్డిగారు ఎలెక్ట్రిసిటీ బోర్డు వ్యవహారము చూస్తున్నారు. కనుక వారు వినాలని కోరుతున్నాను. రాష్ట్రములో వ్యవసాయ బావులకు విద్యుత్ సరఫరా చేసే విషయంలో గతములో మొన్నటి వరకు కూడా సీనియారిటీ ప్రకారం 2–3 హోల్స్‌కు కనెక్షన్ ఇచ్చే అవకాశం వుంటే, వెంటనే నామకార్థం డబ్బు వారి దగ్గర వసూలుచేసి, కనెక్షన్ ఇచ్చేవారు. ఈ మధ్యన ఆ విధానానికి స్వస్తి చెప్పినట్లు కనబడుతున్నది. ఒక బావికి విద్యుత్ సరఫరా కావాలంటే 5 హార్స్‌పవర్ మోటారుకు విద్యుత్ కనెక్షన్ కావాలంటే ఎస్టిమేట్ కావాలి, మరియు ప్రతి హార్స్ పవరుకు 2 వేల రూపాయల డబ్బు చొప్పున చెల్లిస్తేతప్ప, కనెక్షన్‌రాదని అన్నారు. అంటే 5 హార్స్ పవర్ మోటారుకు ఎలెక్ట్రిసిటీ బోర్డు కరెంటు సప్లయి చేయాలన్నప్పుడు కనీసం 10 వేలు రూపాయలు చెల్లిస్తేతప్ప పవర్ సప్లయి చేసే పరిస్థితిలేదు. ఈ విధానంవల్ల సాధారణంగా మామూలు రైతులకు వారి మోటార్లకు విద్యుత్ సరఫరా అందుబాటులోలేని పరిస్థితి ఏర్పడింది. ఎలెక్ట్రిసిటీ బోర్డు వారు ఇప్పుడు ఇస్యూ చేసిన ఆర్డర్సును విత్‌డ్రా చేసి, రైతు గతములో తన బావికి విద్యుత్ ఏవిధంగా పొందుతున్నాడో అదే పద్ధతిని ఇప్పుడు అవలంబించడానికి విద్యుత్ బోర్డు ముందుకు రావలెనని కోరుతున్నాను.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:– గౌరవ సభ్యుడు రైతాంగం పట్ల ఉన్నటువంటి 10
శ్రద్ధను రైతాంగానికి ఎలక్ట్రిసిటీ ద్వారా చేయవలసినటువంటి సదుపాయము గురించి ఒక ఉ.
సమస్యను ప్రస్తావించడం ముఖ్యంగా విద్యుచ్ఛక్తి కనెక్షన్సు గురించి వారు అడిగారు, నిజమే, ఒకటి ఏమిటి వచ్చిందంటే మాకు కేంద్రప్రభుత్వం నుంచి అక్కడ రూరల్ ఎలక్ట్రిఫికేషన్ కార్పొరేషన్ నుంచి అందవలసినటువంటి నిధులు ఈ ఎలక్ట్రిసిటీ విషయం లోపల 3 పర్సెంటు కంపల్‌సరీ ఉండాలి అని మాకు ప్రత్యేకమైనటువంటి నిబంధన ఏదైతే ఉందో వాటిని దృష్టిలో ఉంచుకుంటూ ఎలక్ట్రిసిటీ బోర్డు యొక్క ఆర్థికపరమైన సాధక

బాధకాలు కూడా జాగ్రత్తగా ఆలోచించుకొని ఒక నిర్ణయం తీసుకుంటుంది. ఇప్పటికిప్పుడే వారికి నా యొక్క సానుభూతి తప్ప ఇప్పటికి నేను ఏమీ చెప్పలేదు. అయినా మేము సాను భూతితో పరిశీలిస్తాము అని మటుకు చెప్పగలను.

శ్రీ ఎం. ఓంకార్:— అధ్యక్షా, దయచేసి మన కమర్షియల్ టాక్సు మినిష్టరుగారు నోటుచేసుకుని వారు సంబంధించినటువంటి ఎక్సయిజు మినిష్టరుగారికి దీనిని అందచేయాలని కోరుతున్నాను. బ్రాంది షాపులకు లైసెన్సులు ఇవ్వడమనేది ఈ సంవత్సరం అక్టోబరు 1 నుండి ప్రారంభం అవుతుంది. అయితే అధ్యక్షా, పాతవారు లైసెన్సులను రెన్యూవల్ చేసుకుంటారు. వాళ్ళు రెన్యువల్ చేసుకోవాలని అనేప్పటికల్లా ఇప్పుడు ఏమి చెబుతున్నారంటే నక్సలైట్ భయముతోటి, వీళ్ళు కొంతమంది బ్రాంది షాపులు యజమానులను చంపారు, కాళ్ళు, చేతులు విరగ కొట్టారు, మూసి వేసుకున్నారు బ్రాంది షాపులు కొన్ని షాపులు ధ్వంసం చేస్తే భయానికి. ఆ మూసి వేసిన కాలంది అంతా కూడ రెంటల్ కట్టాలి, కడితేనే మీకు రెన్యూ చేస్తామని లేకపోతే లేదు అంటున్నారు, అదే ప్రెమిసెస్‌లో. అయితే కొత్త వాళ్ళ కనుక ఎవరైనా దరఖాస్తు పెడితే వాళ్ళకు మాత్రం ఏ నిబంధన లేకుండా వీరు ఇస్తున్నారు. కాబట్టి ఇప్పుడు మా రిక్వెస్టు ఏమిటంటే జన్యువైన్ కేస్ ఇది. వాల్లు ఉద్దేశపూర్వకంగా దుకాణాలు మూసివేసుకుని రెంటల్సు ఎగ్గొట్టినా లేక దుకాణాలు నుడుపుకుంటూ రెంటల్సు ఎగ్గొటినా సమర్థించేవారము కాదు. వాస్తవానికి నక్సలైటుల భయము చేత షాపులు మూసి వేశారు సంవత్సర కాలం నుంచి. మీ దగ్గర లెక్క ఉంటుంది ఎన్ని నెలలు మూసి వేశారో. ఆ మూసివేసిన కాలానికి రెంటల్సు మాఫీ చేయండి తరువాత వారికి రెన్యూ చేసుకోడానికి అవకాశం ఇవ్వండి. ఇది చాలా ముఖ్యమైనది. లేకపోతే ఏమి అవుతుందంటే బార్ షాపులు అయితే సంవత్సరానికి ఒక లక్ష రూపాయలు చిల్లర షాపులైతే 75 వేల రూపాయలు కేష్ కట్టాలి వేవి హేవ్ కనుక మీరు న్యాయంగా నక్సలైట్ల భయానికి బందు పెట్టిన మాత్రమే మీరు మాఫీ చేయండి.

వాణిజ్య పన్నుల శాఖమంత్రి (శ్రీ కె. బాపిరాజు):— ఆయన ఎక్సయిజు గురించి అడిగారు. అందులో కమర్షియల్ టాక్సు కూడ ఇన్‌వాల్వు అయింది. అది ఆయన రిప్రజెంటు చేసుకోలేకపోయారు. Already there is a circular, which is not implemented. మొన్న కమ్మర్షియల్ టాక్సు తరఫున క్లారిఫికేషన్ ఏమిటంటే ఎరియర్సు బకాయి లేదు అని చెప్పి క్లియరెన్సు ఇవ్వనిదే ఎక్కడా కూడ రెన్యూ చేయవద్దని కూడ ఉత్తర్వులు ఇవ్వడం జరిగింది. కాబట్టి కమ్మర్షియల్ టాక్సెస్ తరఫున కూడ అబ్జక్షన్ వస్తుంది కాబట్టి అంది అంతా కలిపి వారు రెండూ రిప్రజెంటు చేస్తే ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకువెళ్ళి తగు సహాయం చేయడానికి ప్రయత్నం చేస్తాము. ఎందుకంటే కమ్మర్షియల్ టాక్సులో బకాయి మొత్తము లేదు అని మా సి.టి.ఓ. సర్టిఫికేట్ ఇస్తే తప్ప మీకు రెన్యువల్ అవడానికి వీలు లేదు అని ఆదేశాలు ఇవ్వడం జరిగింది. మా డిపార్టుమెంటు నుంచి. అది మీ దృష్టిలో లేదు కాబట్టి క్లారిఫై చేస్తున్నాను, నేను.

శ్రీ ఎం. ఓంకార్:— సర్ ఇప్పుడు నక్సలైటు భయము చేత బందు పెట్టిన కాలానికి కూడ టాక్సు వేస్తుందాండి?

శ్రీ కె. బాపిరాజు:- అసలు రెన్యువల్ కావాలి అంటే మీ ఎరియర్సు సర్టిఫికెట్ ఇవ్వందే రాదు. అది కూడ It is not within your knowledge. Kindly represent that also so that I can examine it.

శ్రీ ఎం. ఓంకార్:- వారు చెప్పిన దానితో నేను పూర్తిగా ఏకీభవిస్తున్నాను. ఎదో మామూలుగా కట్టవలసినటువంటి కమర్షియల్ టాక్సు బకాయిలు ఏవైతే ఉన్నాయో అవి రావలసిందే. కాని కమర్షియల్ టాక్సు బకాయిలుగానే ఎక్సయిజు రెంటల్సు గాని దుకాణాలు బందు పెట్టిన కాలానికి, నక్సలైట్ల భయముచేత బందు పెట్టిన కాలానికి అది ఏదో ఒక రోజు రెండు రోజులు కాదు. ఎనిమిది నెలలు పది నెలలు, ఇట్లా పెట్టిన కాలానికి దానికి మాఫీ, ఈ రెండు కూడ ఇవ్వడం అనేది నేను కోరుతున్నాను.

శ్రీ కె. బాపిరాజు:- మీరు చెప్పిన పాయింటు వ్రాసుకున్నాను. ప్రత్యేకంగా రిప్రజెంటేషను కూడా ఇస్తే I will definitely endorse and personally look into it.

శ్రీ పి. పురుషోత్తమరావు:- అధ్యక్షా, ఈ సమస్యను మీ దృష్టికి తీసుకువచ్చేందుకు నాకు కొంత సిగ్గు అయినా చెప్పక తప్పడం లేదు. నా నియోజకవర్గ కేంద్రం అయిన సిరిపూర్ లో ఆ సిరిపూర్ మండలం కానివ్వండి దానికి నెలకు 15 రోజులు విద్యుచ్ఛక్తి ఉండడంలేదు, నియోజకవర్గం కేంద్రంలో. ఈ నియోజకవర్గం కేంద్రానికి ఎటు 25 కిలో మీటర్ల దూరముగా సబ్ స్టేషన్ లేకపోవడంతో అక్కడ వాటర్ సప్లయి స్కీము ఉంది అధ్యక్షా. నిన్ననే టెలిఫోన్ చేయడం జరిగింది మా ప్రజలందరు వాటర్ సప్లయి స్కీము కూడా 15 రోజుల నుంచి ఫన్‌క్షన్ చేయడం లేదు, విద్యుచ్ఛక్తి లేక, అటువంటి తీవ్రమైన పరిస్థితి ఉన్నది. గత ఆరు మాసాల నుంచి ఈ విధంగా ఉంది. వాటర్ సప్లయి లేకుండా వేరే బావులలో నీరు ఉప్పునీరు. ఆ నీరు త్రాగకుంటే ప్రజలు రెండు మూడు కిలోమీటర్ల దూరము పోయి నీరు తెచ్చుకోవలసిన అవసరం ఉంది కాబట్టి సిరిపూర్ మండలంలో చుట్టుప్రక్కల విలేజీలలో వాటర్ సరఫరా అటంకము లేకుండా తగిన చర్యలు తీసుకోవలసినదిగా మీ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:- ఇది మీరు కాస్త కన్వేచేయండి. మినిష్టరుగారికి మంత్రి గారూ,

శ్రీ ఎన్.వి. కృష్ణయ్య:- మన అసెంబ్లీ జరుగుతున్నది ఇక్కడ. పత్రికలో అనేక రకమైనటువంటి మాటలు వస్తున్నాయి. అసెంబ్లీ జరుగుతున్న సందర్భంలో ఇప్పుడు ఈ అసెంబ్లీకి అది క్లియర్ చేయవలసిన అవసరం ఉంది. ఈ రోజు రెండు ఆర్డినెన్సులు ప్రెసిడెంటు జారీ చేశారు. తప్పనిసరిగా స్టేటు గవర్నమెంటు కూడ రెస్పాండు అవుతుంది అని కూడ పత్రికలలో వచ్చింది. ఈ మెడికల్ కాలేజిలు డెంటల్ కాలేజీల విషయంలో జి.ఓ. కూడ విత్‌డ్రా చేసుకుంటారా? ఎక్స్‌పర్ట్సు కమిటి రిపోర్టు అసెంబ్లీకి ఇస్తారా? అది క్లియరు చేయకుండా అసెంబ్లీ సభ్యులను కూడ గందరగోళ పరిస్థితిలో ఉంచారు. ప్రభుత్వం యొక్క బాధ్యత కనీసం ఈ అసెంబ్లీ దానిని క్లియర్ చేయడం.

Mr. Deputy Speaker:- Government may make note of the point raised by him.

శ్రీ ఎం. నర్సిములు (ఆలేరు):- చీమకుర్తిలో నలుగురు హరిజనులను రేప్ చేసి బావిలో పడేసిన సంగతి పత్రికలలో వచ్చింది ఇప్పటికి మూడు నలుగు నెలలు అయిపోయింది ఈ విషయంలో చర్చకు అనుమతించాలని కోరుతున్నాను. అంచేల వారీగా హరిజన, గిరిజన బలహీన వర్గాలను హత్యలు చేయించి, మానభంగాలు చేయించి, రిజర్వేషన్ తీయించి అనేక రకాలుగా అన్యాయం చేయడం జరుగుతున్నది చర్చకు అనుమతించాలని నేను మిమ్మల్ని కోరుతున్నాను. __

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ – నోటీసు ఇవ్వండి

40 శ్రీ ఎం. నర్సిములు – నోటీసు పంపాను గతములో 304 క్రింద ఇచ్చాను. ఇంకో విషయం ఏమిటంటే బలహీన వర్గాలపై రేపులు, అత్యాచారాలపై అనేక క్వశ్చన్ వస్తున్నాయి కాబట్టి వంద క్వశ్చన్స్ వస్తే అందులోకూడా 15 పర్సెంట్ రిజర్వేషన్ పెడితే తప్ప న్యాయం జరిగినట్లులేదు. ఇక్కడ వున్న హరిజన ఎం.ఎల్.ఎ లు జరిగిన సంఘటనలను కడుపులో దాచుకొని నోరుమూసుకొని వుండాలంటే మావల్ల కాదు. అందువల్ల క్వశ్చన్స్ అడ్మిట్ కావడంలోకూడా 15 పర్సెంట్ రిజర్వేషన్ పెడితే తప్ప న్యాయం జరిగేట్లు లేదు. చీమకుర్తిలో సంఘటన జరిగి వారం రోజులు అయింది. దానిని చర్చకు అనుమతించాలని కోరుతున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- హోం మినిస్టరుగారు చెపుతున్నారు.

డాక్టర్ ఎం.వి. మైసూరారెడ్డి.- అధ్యక్షా, నర్సింహులుగారు అయితేనేమి, రామయ్యగారు అయితేనేమి ఈ సంఘటన గురించి లేవదీశారు. I will place the facts before the House by tomorrow in the zero hour.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ (శ్రీ యం. నరిసింహులును ఉద్దేశించి):- నోటీసును పరిశీలించి అడ్మిట్ చేయవలసివుంటే చేస్తామనుకోండి. It the Government wants to make a statement or anything, they may do it always.

శ్రీ యం. నర్సింహులు:- ఈరోజయితే ఒక అమ్మాయినా బట్టలు ఊడదీసి నడిబజారులో ఊరేగిస్తే ఇంకా రిపోర్టు రాలేదంటున్నారు. అందువల్ల క్వశ్చన్స్ అడ్మిషన్‌లో కూడా 15 పర్సెంట్ రిజర్వేషన్‌పెడితే తప్ప న్యాయం జరగదు.

డాక్టర్ ఎం.వి. మైసూరారెడ్డి:- పత్రికలలో వచ్చే వార్తలు పూర్తిగా నిజం కావు. రేపు ఉదయం వాస్తవాలగురించి సభలో స్టేట్‌మెంట్ ఇస్తాను, కావాలంటే వారిని మాట్లాడనివ్వండి.

శ్రీ యం. నర్సింహులు:- ప్రతిసారి జరిగిన సంఘటనలగురించి మేము అడగడం బాగాలేదు. ఈ రాష్ట్రంలో బలహీనవర్గాలవారిపై జరిగే అత్యాచారాలు, హత్యలు, మానభంగాలపై చర్చకు అనుమతించకపోతే ఏవిధంగా న్యాయం జరుగుతుంది?

Mr. Deputy Speaker:- Please stop the mike. చెప్పేది వినకుండా ఒకే పట్టాన వాయించుకొంటూపోయి సమయాన్ని ఈవిధంగా వ్యర్థం చేస్తూ క్రమబద్ధంగా జరగవలసిన కార్యక్రమాలను జరగనివ్వకుండాచేసి, పైగా మా క్వశ్చన్ రానివ్వకుండా చేశారంటే మేమేం చేయాలి? హరిజనులు, గిరిజనుల కొరకు 15 పర్సెంట్‌కాదు ఇంకా ఎక్కువే ఇస్తాం. More than 15 per cent also we are prepared to give. There is no limit.

శ్రీ హెచ్. విద్యాసాగర్‌రావు:- పేపర్లో వచ్చే స్టేట్‌మెంట్ సంపూర్ణం కాకపోవచ్చు. కాని నర్సింహులుగారు అనేది ఏమిటంటే ఒక హరిజన మహిళపై అత్యాచారం జరిగితే ప్రభుత్వమే ఒక స్టేట్‌మెంట్‌తో ముందుకు రావాలి, శాసనసభ నడుస్తున్నది కాబట్టి మంత్రి గారు ఉదయం పేపర్ చూసిన వెంటనే విషయాలు తెలుసుకొని సభముందు పెట్టాలని అంటున్నారు. ఇంత అవమానకరమైన సంఘటన జరిగితే, ఇప్పటికీ మనం వారి హక్కుల్ని పరిక్షించలేకపోతే ఎట్లా? మనందరం కూడా తలవంచుకోవలసిన అంశం ఇది.

డాక్టర్ ఎం.వి. మైసూరారెడ్డి:- పత్రికలలో వచ్చినవన్నీ వాస్తవాలు కావని వారే అంటున్నారు. నేను పూర్తి వాస్తవాలతో రేపు సమాచారం పెడతానంటున్నాను.

Mr. Deputy Speaker:- Allright. Tomorrow, he will make a statement on that. We will admit your notice and give an opportunity for discussion.

శ్రీ యం. నర్సింహులు:- నేను మనవిచేసేది.

డాక్టర్ ఎం.వి. మైసూరారెడ్డి:- అధ్యక్షా, మీరు ఇట్లా ఎలౌచేస్తే కష్టం. 'జీరో అవర్' లో నిబంధనలు లేకుండా ఏదంటే అది మమ్ముల్ని మాట్లాడమంటే ఎట్లా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- బలహీనవర్గాలవారి కొరకు ఎక్కువ సమయం కావాలంటే ఇట్లా సమయం వ్యర్థంకాకుండా ఉండాలి. కోఆపరేట్ చేయండి, తప్పకుండా ఎక్కువ సమయం కేటాయిస్తాం.

Mr. Deputy Speaker:- He will make a statement tomorrow. We will admit your notice and you will have an opportunity.

శ్రీ యం. నర్సింహులు:- చలకుర్తికి సంబంధించిన ప్రశ్నను ఎప్పుడు అనుమతిస్తారు?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- తప్పకుండా అడ్మిట్ చేస్తాను కాని ఇక్కడిక్కడ కూర్చుని టైం ఎప్పుడు ఇచ్చేది చెప్పలేను, షెడ్యూల్ ఆఫ్ బిజినెస్ చూసుకోవాలి. తప్పకుండా అడ్మిషన్ చేసి చర్చకు తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ యం. నర్సింహులు:- వారం రోజుల్లోగా ఇస్తారా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- యస్.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ (డోర్నకల్):- అధ్యక్షా, వరంగల్ జిల్లాలో, ముఖ్యంగా నా నియోజకవర్గం డోర్నకల్‌లో ఈ సంవత్సరం వర్షాలు లేకపోవడం వల్ల మంచినీటికి తీవ్ర ఎద్దడి ఏర్పడింది. రైతులు తమ వ్యవసాయ బావులను బాగా లోతుగా త్రవ్వించు కొంటున్నారు. కరెంట్ కొరత తీవ్రంగా ఉంది. కరెంట్ సప్లయి జరగడంలేదు. మాకు ఖమ్మం జిల్లానుంచి సప్లయి జరుగుతున్నది. కాని అక్కడ కరెంట్ ఓవర్‌లోడ్ అయిందని కోతపెడుతున్నారు. దీనివల్ల రైతులు బావుల్లోంచి నీటిని పొలాలకు పారబెట్ట లేకుండా వున్నారు. ఫలితంగా వారు నాటుపెట్టిన పొలాలన్నీ ఎండిపోతున్నాయి. ముఖ్యంగా బోర్‌బావులు కూడా ఎండిపోయాయి. వ్యవసాయ బావుల్లో నీరులేకుండా ఉంది. గత సంవత్సరం వరంగల్ జిల్లాను కరువు ప్రాంతంగా ప్రకటించారు, అయితే ఈ సంవత్సరం సగటు వర్షపాతంలో కనీసం సగం వర్షపాతం కూడా లేదు. అందువల్ల డోర్నకల్ నియోజక వర్గాన్ని కరువుపీడిత ప్రాంతంగా ప్రకటించాలని కోరుతున్నాను. అదేవిధంగా రైతులు బావులు త్రవ్వుకొనేందుకు సబ్సిడీపై రుణ సదుపాయం కల్పించాలి. వరంగల్ జిల్లాలో సెంట్రల్ బ్యాంకు నుంచి ఎలాంటి రుణాలు ఇవ్వడంలేదు. వారికి అర్హత లేదన్న కారణంతో ఒక్క రైతుకు కూడా ఇవ్వడంలేదు. సింగిల్ విండోద్వారాగాని, సెంట్రల్ బ్యాంక్ ద్వారాగానీ ఎవరికీ రుణాలు ఇచ్చిన పాపానపోలేదు, ఇప్పటికైనా వారికి ఋణాలు ఇప్పించాలని కోరు తున్నాను. ఇక అక్కడ కరెంట్ సప్లయిచేసేందుకుగాను విద్యుత్‌చ్ఛక్తి బోర్డు అధికారులను ఆదేశించవలసిన అవసరం ఉందని మనవిచేస్తున్నాను. ఇక అసలు కరువు విషయంగురించి ఎవరూ మాట్లాడడంలేదు, మా నియోజకవర్గంలో కరువు తీవ్రంగా ఉంది. వరంగల్ జిల్లాలోనూ అదే పరిస్థితి ఉంది. ఒక్క ములుగు, నర్సంపేట ప్రాంతాలలో తప్ప మొత్తం జిల్లాకూడా నీటి ఎద్దడికి గురిఅయింది. మా ఇన్‌ఛార్జి మంత్రిగారు ఉన్నారు. కలెక్టరుగారినుంచి రిపోర్టు తెప్పించుకొని ఆ ప్రాంతాన్ని వెంటనే కరువుపీడిత ప్రాంతంగా ప్రకటించాలని ప్రభుత్వాన్ని తమద్వారా కోరుతున్నాను.

శ్రీ టి. రాజేశ్వరరావు (వర్ధన్నపేట):- అధ్యక్షా, నేను ఈ రోజు ఉదయం ఎడ్జోర్న్‌మెంట్ మోషన్ ఇచ్చాను. దానిని స్పీకర్‌గారు తిరస్కరించారు. ఈవేళ ముఖ్యంగా మెడికల్ కాలేజీలకు సంబంధించిన జి.ఓ. సమస్య మనముందు ఉంది. ఇండియన్ మెడికల్ కౌన్సిల్, డెంటల్ కౌన్సిల్ అనుమతిలేకుండా ప్రైవేట్ మెడికల్, డెంటల్ కళాశాలలకు అనుమతి ఇచ్చే వీలులేదని నిన్న రాష్ట్రపతిగారు ఒక ఆర్డినెన్స్‌ను జారీచేశారు. ఆ ఆర్డినెన్స్ పై చర్చ జరిగేందుకు వీలుగా మిగిలిన కార్యక్రమాలను వాయిదా వేయాలని నేను వాయిదా తీర్మానాన్ని ప్రతిపాదించాను. అయితే గౌరవ స్పీకర్‌గారు ఈ అంశాన్ని క్వశ్చన్ అవర్ తరువాత ప్రస్తావించమన్నారు. ఈవేళ మెడికల్ ఎడ్యుకేషన్ స్టాండర్డ్స్ పడిపోతున్నాయనీ, మెడికల్ స్టాండర్డ్స్ సరిగ్గా లేవనీ, అందువల్ల ఇండియన్ మెడికల్, డెంటల్ కౌన్సిళ్ల అను మతిలేకుండా ప్రైవేట్ కళాశాలలు స్థాపించకూడదని ఆర్డినెన్స్ జారీచేశారు. మన రాష్ట్రంలో వైద్య, దంత కళాశాలల స్థాపనకు జి ఓ. జారీచేశారే కాని ప్రాక్టికల్‌గా అది ఇంకా ఇంప్లి మెంట్ కాలేదు, స్టూడెంట్స్‌ను ఇప్పటివరకూ అడ్మిట్‌చేసుకోలేదు, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కూడా లేదు. కాని ఆర్డినెన్స్‌లో వున్న "గత సంవత్సరం" అనే ఒక్క పదాన్ని మాత్రం ఆసరాగా

తీసుకొని ఈ ప్రభుత్వం కొత్త కాలేజీలకు అనుమతి ఇవ్వాలని ఆలోచించడం మంచిదికాదు. మన రాజ్యాంగంమీదగానీ, రాష్ట్రపతి మీదగానీ గౌరవం ఉంటే ఆ జి.ఓ.ను ఉపసంహరించు కోవాలని నేను తమద్వారా ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను.

Mr. Deputy Speaker:- Your adjournment motion is disallowed because the matter relates to an Ordinance of the Government of India. You have mentioned the subject. దాని మంచిచెడ్డలు ఇక్కడ చర్చించడానికి వీలులేదు. సబ్జక్టును మీరు మెన్షన్ చేశారు, గవర్నమెంట్ విల్ టేక్ నోట్ ఆఫ్ ఇట్. ఇప్పుడు పిటిషన్స్ ఇవ్వదలచుకొన్నవారు ఇవ్వవచ్చు.

## పెటిషను సమర్పణ: కావలికార్ల పరిస్థితి గురించి

శ్రీ ఎం. ఓంకార్:- అధ్యక్షా, ఇది ఆంధ్రప్రదేశ్‌లోని కావలికార్లకు సంబంధించినది. వారికి తలారీలు అని, సేత్‌సింగ్‌లని కూడా అంటారు. వారు 15 డిమాండ్స్ పెట్టుకొన్నారు. అందులోవారు తమ వేతనాలను 1250 రూపాయలకు పెంచాలనీ లేక వారిని నాలుగవ తరగతి ఉద్యోగులుగా ట్రీట్‌చేసి వారికి లభించే బెనిఫిట్స్ ఇవ్వాలనీ, డ్రెస్‌లు ఇవ్వాలనీ, ఫ్యామిలీ బెనిఫిట్ ఫండ్ సదుపాయం కల్పించాలనీ, ఇలాంటి డిమాండ్స్ పెట్టారు. దానిని తమద్వారా పిటిషన్ కమిటీకి సమర్పిస్తున్నాను.

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:- ఇది రిప్రజెంటేషన్ ఇవ్వడానికి ప్రాపర్ సబ్జెక్టు.

శ్రీ ఎం. ఓంకార్:- వారు రిప్రజెంటేషన్‌చేసీ చేసీ విసిగిపోయారు, రెవెన్యూ మినిష్టరుగారికి, రెవెన్యూ సెక్రెటరీగారికి, చీఫ్ సెక్రెటరీగారికి రిప్రజెంట్ చేశారు. పిటిషన్ కమిటీకి అయినా వెడితే న్యాయం జరుగుతుంది.

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:- పిటిషన్ ప్రెజంట్ చేయబడింది.

## వివరణ నిమిత్తం కోరిన అంశం
## రాష్ట్రంలో ప్రైవేటు వైద్య, దంత వైద్య కళాశాలల మంజూరుచేయుట గురించి

శ్రీ ఎన్.టి. రామారావు:- అధ్యక్షా, మనకు స్వాతంత్ర్యం వచ్చినప్పటినుంచికూడా నిరక్షరాస్యత పోవాలనేది జాతీయ విధానంగా పరిగణించబడింది. ఈనాడు ఉన్న పరిస్థితులను బట్టి చివరకు విద్య అనేది అంగడిలో అమ్ముడుపోయే సరకు అయింది. విద్యా ప్రమాణాలు తగ్గిపోతున్నాయి. విద్యాలయాలు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి. దీనివల్ల ఏమైనా అక్షరాస్యత పెరిగిందా అంటే ఎక్కడ వేసిన గొంగళి అక్కడే వేసినట్టుగా ఉంది. 30, 35 పర్సెంట్ మధ్యనే మన ప్రమాణాలు ఉన్నాయనీ, అంతకంటే ముందుకుపోవడంలేదనీ మనవిచేస్తున్నాను.

10.50 ఉ. దీనివల్ల మనకు అర్థమయ్యేది ఏమిటంటే, కేవలంపేదవారి బిడ్డలు చదువుకోవడానికి సామాజికమైన న్యాయం వారికి అందేంతవరకు, అవకాశాలు కలిగించేంతవరకు, కేవలం డబ్బుతో విద్య నేర్చుకోవడం అనేఅలవాటు పోనంతవరకు యీనాడు అనుకున్నది అనుకున్నట్లుగా జరగదు. ఈ నిరక్షరాస్యత తొలగదని మనవిచేస్తున్నాను. యీపద్ధతి జరుగుతున్నది. యూనియన్ ప్రభుత్వం, గౌరవనీయులైన రాష్ట్రపతిగారు యిపుడు జరుగుతున్న పద్ధతులు, యీనాడు రాష్ట్రంలో జరుగుతున్న విధానాలు విద్యాను అమ్ముకునేటటువంటి పద్ధతులు, అవినీతి కార్యక్రమాలు, యివన్ని చూసిన మీదట నిన్న ఒక అర్డినెన్సు సమయానికి జారీ చేశారు. యీ సభలో 5 రోజుల నుంచి గొంతులు బొంగురు పోయేటట్లు వాగుతున్నాము కాని, ఏమాత్రం అయినా గణనలోకి తీసుకోకుండా నిర్లక్ష్యంతో ఉన్నారు. కేవలం పేదవారి కోసం, ఎస్సి, ఎస్టి, వారికి, రిజర్వేషన్స్ కోసం మాట్లాడుతున్నాము. మా కోసం గాని, మన కోసం కాదు. యీవిధంగా సమాజన్ని నిర్లక్ష్యం చేసి యిన్నిరోజులు చర్చ జరిగినా, ఏమాత్రం నిర్ణయం తీసుకోకుండా గవర్నమెంటు తాను జారీచేసిన జీవోను విత్‌డ్రా చేస్తున్నది అనే విజ్ఞత లేకుండా, వారి యిష్టాను సారం వెళ్ళుచున్నార్షు; మాకు అవకాశంవచ్చింది - యీ అర్డినెన్సును తమ ముందు, యీ సభ ముందు ఉంచుతున్నానని మనవి చేస్తున్నాను. డాక్టరు చెప్పారు - ఇండియన్ మెడికల్ కౌన్సిల్ వారి అనుమతి లేకుండా మెడికల్‌కాలేజీలు ప్రారంభించకూడదని. ప్రారంభించినటువంటి కళాశాలలు వుంటె, ఒకసంవత్సరంలోపల తెచ్చుకోవాలి అన్నారు. మన రాష్ట్రంలో యిప్పుడు 20 కళాశాలలు ప్రభుత్వం వారు అంగీకరించినట్లుగా జీవో ఇచ్చారు. కాని, హైకోర్టు స్టేవల్ల అడ్మిషన్స్ ఇంతవరకు జరగలేదు. కాబట్టి, ఆ కళాశాలలు ఇంతవరకు ప్రారంభించలేదు అన్నట్లు లెక్క. గౌరవనీయులైన అధ్యక్షా, మీకుసవినయంగా మనవి చేస్తున్నాను. యిప్పటికి కూడా ప్రభుత్వవిధానం దీనికి అనుగుణంగా లేకపోవడం శోచనీయం. మరి, గౌరవనీయులైన అడ్వకేటు జనరల్ ఎవరు అయితేప్రభుత్వాన్ని స్పంధిస్తూ కోర్టులో మాట్లాడతారో వారిని గురించి యీనాడు పత్రికల్లో వెలువడిన ప్రకటన తమరు కూడా చూచి వుంటారు.

(ఇంటరప్షన్)

మిస్టర్ డెప్యూటి స్పీకర్.- ఎగ్జిక్యూటివ్, లెజిస్‌లెచర్, జుడిషియరీ యివి మూడూ ఇండిపెండెంటు బాడీస్... సబ్‌జుడిష్‌అవుతుంది. ఆర్డినెన్సు గురించి ప్రస్తావించారు మంచిదే కాని... న్యాయస్థానంలో వున్న విషయం సబ్‌జుడిస్ అవుతుంది.

శ్రీ ఎన్.టి. రామారావు:- ఇది, శాసనసభలో అన్ని ప్రతిపక్షాల వారు అడుగుతున్నారు. టేబుల్‌మీద ఎక్సుపర్ట్సు రిపోర్టు పెట్టండి. ఎందుకంటే ప్రభుత్వం వారు అన్నారు మాకు ఎక్సుపర్టు రిపోర్టు వచ్చింది. దాన్ని పూర్తిగా పరిశీలించి దాని ప్రకారం మేము ఆమోదించాము. అనుమతినిచ్చామని అన్నారు. అప్పుడు దాని ప్రస్తావన వచ్చింది. రిఫర్‌చేయడం, పరిశీలించడం మా బాధ్యత, తరువాత మా ఆలోచనలు వెళ్ళడించడం మా యొక్క విద్యుక్తధర్మం మేము చేసే అవకాశన్ని కల్పించండి? కేవలం మొండిపట్టుతో మేము 'ఉంచం, ఉంచం, ఉంచం' అని అనడం, ప్రజాస్వామ్య యుగంలో ఏవిధంగా ఉపయోగించారో మీకు తెలిసిన సత్యం. నిపుణుల నివేదిక సాయంత్రం అందచేయాలని కోరు, వారు చెప్పితే.....

ఉపయోగించారో మీకు తెలిసిన సత్యం. నిపుణుల నివేదిక సాయంత్రం అందచేయాలని కోర్టు వారు చెప్పితే....

(ఇంటరప్షన్)

శ్రీ ఎన్ టి. రామారావు.– కళాశాలలు తీసుకున్న మంత్రిగారు (శ్రీ జె.సి దివాకర్ రెడ్డిగారి ఉద్దేశించి) మాట్లాడిస్తున్నారా?

మిస్టర్ డెప్యూటి స్పీకర్.– ఎక్సుపర్టు రిపోర్టు మీద వారం రోజులు చర్చ అయింది. నిన్న మీరు దాన్ని వదిలేశారు.

శ్రీ ఎన్.టి. రామారావు:– పరిష్కారం ఏమీ కాలేదుకదా ***

మిస్టర్ డెప్యూటి స్పీకర్.– నాట్ ఎలౌడ్....

శ్రీ ఎన్ టి. రామారావు:– అది మీరుచెప్పితే ఎలా? సబ్‌జుడిస్, సబ్‌జుడిస్ అని అన్నారు. ***

మిస్టర్ స్పీకర్:– ఇప్పుడు మాట్లాడేది కరెక్టుగా సబ్‌జుడిస్ అండి

(ఇంటరప్షన్)

శ్రీ ఎన్.టి. రామారావు:– మినిష్టరుగారిని సమాధానం చెప్పమనండి? ఇది సభా గౌరవం కాదు...

మిస్టర్ డెప్యూటి స్పీకర్ – ఆర్డినెన్సు గురించి చెప్పింది ఎలా చేస్తున్నాను కాని హైకోర్టుకు సంబంధించింది రికార్డులోకిపోదు...

(ఇంటరప్షన్)

శ్రీ బి. వెంకటేశ్వరరావు.– వారి అభిప్రాయం వినండి

(ఇంటరప్షన్)

మిస్టర్ డెప్యూటి స్పీకర్ – రూల్సుచదవకుండా... ఏది తెలియకుండా గలభా చేయడం...

శ్రీ ఎన్.టి. రామారావు – ఎం.ఎల్.ఏలకు తెలియదు, మంత్రులకు తెలియదు వారి యిష్టం వచ్చినట్లుగా ముఖ్యమంత్రిగారు తయారు చేశారు. కాబట్టి, నిన్న 10

*** Expunged as ordered by the Chair.

మంది మంత్రులు ఒకచోట సమావేశమై మోరల్ రెస్పాన్సిబిలిటి తీసుకుని ముఖ్యమంత్రి గారు రిజైన్‌చేయాలని వారిపార్టీ వారే అన్నారు సార్... మేము అనలేదు. ఆ విషయం కొర్టులోవున్నది.

మిస్టర్ డెప్యూటి స్పీకర్:- ఏ రూలుప్రకారం మాట్లాడతారండి, మీకురూల్సులేవు.. మీ యిష్టం వచ్చినట్లు మాట్లాడతారా?

(ఇంటరప్షన్)

శ్రీ ఎన్.టి. రామారావు:- క్వశ్చన్ అవర్ తరువాత మాట్లాడాలని నాకు స్పీకర్‌గారు పర్మిషన్ ఇచ్చారు.

మిస్టర్ డెప్యూటి స్పీకర్:- అర్డినెన్సు గురించి మాట్లాడడానికి యిచ్చారు, అది కూడా న్యాయంగా యివ్వకూడదు. ఏ రూలు ప్రకారం అవకాశం యివ్వాలో చెప్పండి? Please find out the rule under which you are entitled to ask. There is no rule to allow you also.

శ్రీ యన్.టి. రామారావు:- అధ్యక్షా, నేను మా కోర్కెలను చెబుతున్నాను. ప్రభుత్వం ఆ జి.వో. ను విత్‌డ్రా చేయాలి.

(ప్రతిపక్షాల నుండి షేమ్, షేమ్ అంటూ కేకలు)

They must withdraw the G.O. వాళ్ళ ముఖ్యమంత్రి చేత రిజైన్ చేయిస్తారో, ఏమి చేయిస్తారో వాళ్ళ యిష్టం. మేము జీ.వో. ను విత్‌డ్రా చేయవలసిందిగా కోరుతున్నాము.

(ప్రతిపక్షాల నుండి, బల్లలు చరిచారు)

శ్రీ టి. వెంకటేశ్వరరావు:- అధ్యక్షా, మేము చెప్పేది కూడా కొంచెంవినండి.

మిస్టర్ డెప్యూటి స్పీకర్:- ఏ రూల్ ప్రకారం చెబుతున్నారు? ఈ రకంగా సమయం వేస్టు చేస్తే, ఎజండా టేకప్ చేయలేకపోతున్నాము. రోజూ హరికథలు, భాగవత కథలు వింటూ ఎజెండా వదలివేయవలసి వస్తోంది. ఒక్కొక్కళ్ళు ఒక్క నిముషం అంటూ పది నిముషాలు తీసుకుంటారు. ఒకేసారి పదిమంది నిలబడి మాట్లాడతారు. గొడవ చేస్తారు.

శ్రీ యం. రఘుమారెడ్డి:- మీరే ఎక్కువగా మాట్లాడి సమయం వేస్టు చేస్తున్నారు.

Mr. Deputy Speaker:- Because it is only to tell you how to behave I am taking time to put you in order.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:– అధ్యక్షా, నా విజ్ఞప్తి ఏమిటంటే – నేను కోర్టు ఆర్డర్ విషయంలోకి పోవడం లేదు – రాష్ట్రపతి రెండు ఆర్డినెన్స్‌లను జారీ చేసిన దృష్ట్యా ప్రభుత్వం జీ.వో.ను విత్‌డ్రా చేయవలసిందిగా కోరుతున్నాను. ఈనాడు రాష్ట్రంలో అశాంతి పరిస్థితులు ఏర్పడ్డాయి. విద్యార్థులు, వారి తల్లిదండ్రులు అందరూ నిరాశగా వున్నారు. మేము 304 నిబంధన క్రింద నోటీసు యిచ్చాము. తేలేదాకా జీ.వో ఉపసంహరించుకుంటారా? లేదా? కోర్టులో పెట్టబోతున్నారు. అటువంటప్పుడు చట్టాలను పాస్‌చేసేటటువంటి చట్టసభలో రిపోర్టును వుంచుతే ఏర్పడే నష్టం ఏమిటి?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ఈ యిస్యూలో వాకౌట్ కూడాచేశారు. రోజూ అదే పాటా? హౌస్ సక్రమంగా నడవాలనేది నా కోరిక.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:– హౌస్‌లో పెట్టడం మంచిదని చెబుతున్నాను.

శ్రీ పి. నాగేశ్వరరావు:– హౌస్ సక్రమంగా నడవాలని మేమూ ఆశిస్తున్నాము. కేంద్రప్రభుత్వం, రాష్ట్రపతి ఆర్డినెన్స్ యిచ్చారు కాబట్టి ఈ విషయంలో ఏదయినా పునరాలోచన వుంటే చెప్పమనండి. చేయలేదంటే చెప్పమనండి, ఎవరి ఆలోచన వారు చేస్తారు. What is wrong in it? Yesterday we walked out. Afterwards a new situation has arisen. We are not stalling the proceedings.. రాష్ట్రపతి ఆర్డినెన్స్ యిచ్చారు. ఆ విషయంలో పునరాలోచన వుంటే చెప్పమనండి. తరువాత యితర బిజినెస్‌లోకి వెడదాము.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ఎలా వెడతాము? మీలాగే అందరూ మాట్లాడతామని అంటారు.

(తెలుగుదేశం గౌరవ సభ్యులు కొందరు లేచినిలబడి తమకు అవకాశం కావాలని కోరారు)

మీ లీడర్‌ను అడగండి. అప్పుడు అవకాశం యిస్తాను.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– అధ్యక్షా, ప్రతిపక్షపార్టీలు అన్నింటికి సమయం యిచ్చి ప్రతి విషయం మీద అందరితోనూ మాట్లాడించాలా అని మీరు అనడం సమంజసం కాదు అధ్యక్షా.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ఇప్పటివరకు అంతే జరిగింది.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– సమయం వృధా అయ్యే విషయం నేనూ ఒప్పుకుంటాను. రాష్ట్రప్రజలకు ఒక సమస్య వచ్చినప్పుడు, ఆ అత్యవసర సమస్యను చర్చించవలసిన అవసరం ఏర్పడినప్పుడు రికగ్నయిజ్డ్ పొలిటికల్ పార్టీస్, ప్రభుత్వం తమ స్పష్టమైన ఆలోచనలను ప్రజలకు తెలియజేయడం అనేది ప్రజాస్వామ్య పద్ధతుల్లో చాలా

అవసరం. గౌరవనీయులు యన్.టి. రామారావుగారు చాలా స్పష్టంగా జీవోను విత్‌డ్రా చేయవలసిందిగా చెప్పారు. రాష్ట్రపతి ఆర్డినెన్స్ జారీ చేశారు. మీరు పిల్లల భవిష్యత్తును దృష్టిలో వుంచుకోవాలి. ప్రభుత్వం సరిగా డిఫెండ్ చేసుకోలేనప్పుడు, రూల్స్‌ను ఫ్రేమ్ చేసుకోలేనప్పుడు, అనాలోచితంగా, అస్తవ్యస్తంగా వ్యవస్థ వున్నప్పుడు, ప్రభుత్వం స్పష్టమైన ఆలోచన చేయాలని మీరు ఆదేశిస్తే స్పీకర్ స్థానానికి వున్న గౌరవం యింకా పెరుగుతుంది. మీరు ప్రభుత్వానికి రూలింగ్ యివ్వవలసిన అవసరం వుంది. ఆర్డినెన్స్ విషయంలో మా పార్టీపరంగా హర్షిస్తున్నాము. కర్నాటక, మన రాష్ట్రం, ఇతర రాష్ట్రాలలో 4,5 సంవత్సరాలు మెడికల్ కోర్స్ చదివిన వారికి కూడా రికగ్నిషన్ లేదు. డిగ్రీ వస్తుందా, రాదా అని బాధపడుతున్న నేపథ్యంలో ఈ ఆర్డినెన్స్ వచ్చింది. ఈ ఆర్డినెన్స్ వల్ల కుక్కగొడుగుల్లా కాలేజెస్‌రాకుండా వుండే అవకాశం వుంది. రాష్ట్ర హైకోర్టు ముందు పిటిషన్స్ ఏవయితే వున్నాయో, వాటి విషయంలో వారు యింటీరిం ఆర్డర్స్ యిచ్చారు. అవి ఏమిటంటే, ఏ కాలేజెస్ కూడా స్టూడెంట్స్‌ను అడ్మిట్ చేసుకోకూడదు. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను సమకూర్చుకొని స్టాఫ్‌ను రిక్రూట్ చేసుకోవచ్చు. ఇంటీరిం ఆర్డర్ దృష్ట్యా, I am not giving my opinion. It is left to the Court. This is over.జీవో విత్‌డ్రా చేయాలనే విషయంలో శ్రీ యన్.టి. రామారావుగారి వాదనను నేను సమర్థిస్తున్నాను. ప్రైవేటీకరణ విషయంలో ముఖ్యమంత్రిగారికి మెరుపు ఆలోచన వచ్చింది. ఈ యిస్యూను సెలెక్టు కమిటీ ముందుకు తీసుకువెళ్ళండని చెప్పాము. ఇందులో కూడా రూల్ ఆఫ్ రిజర్వేషన్ వుండాలని కూడా అన్నాము. ఈ విషయంలో ప్రభుత్వం క్యాబినెట్ డెసిషన్ తీసుకోలేదని, ముఖ్యమంత్రిగారికి మెరుపు ఆలోచన వచ్చిందని అన్నాము. పాపం యిప్పుడు పిడుగులు నెత్తిన పడుతున్నాయి. మా పార్టీ పరంగా జీవోను విత్‌డ్రా చేయవలసిందిగా కోరుతున్నాము. నిపుణుల నివేదికను కోర్టులో, శాసనసభలో పెట్టే విషయంలో డిస్‌ప్యూట్ ఏర్పడింది. రాష్ట్రప్రజలు ఆలోచిస్తున్నారు. ఇక్కడ పెడతారా? కోర్టులో పెడతారా? రెండు రోజుల తరువాత మధ్యలో పెడతామంటారా అనే అభిప్రాయం కలుగుతోంది. నిపుణుల నివేదికను శ్రీ రోశయ్యగారు తమ మొండివాదానికి కట్టుకుంటే తప్ప నమ్మకం లేని పరిస్థితి వుంది. ఇంజనీరింగ్ విద్యార్థుల గతి అధోగతిగా వుంది. అడ్మిషన్స్ అయిపోతున్నాయి. ఇది చాలా సీరియస్ ఇష్యూ.

(బెల్)

వీటన్నింటి పరిష్కారమార్గం ఏమిటంటే, ముఖ్యమంత్రిగారు తమ జీవోను విత్‌డ్రా చేసుకోవడం. ఈ విషయంలో మీరు ప్రభుత్వానికి రూలింగ్ యివ్వాలి. To avoid multiplicity of proceedings I request the Hon'ble Deputy Speaker to direct the Government to withdraw the G.O.

శ్రీ యం. రఘుమారెడ్డి:– అధ్యక్షా, పాయింట్ ఆఫ్ ఆర్డర్.

శ్రీ సి. నర్సిరెడ్డి:– అధ్యక్షా.......

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– వారంతా జీవోను విత్‌డ్రా చేయవలసిందిగా అడిగారు. మీరూ అంతే కదా.

శ్రీ యం. రఘుమారెడ్డి:– పాయింట్ ఆఫ్ ఆర్డర్‌కు కూడా సమయం యివ్వరా సర్.

శ్రీ సి. నర్సిరెడ్డి:– అధ్యక్షా, నా మాటపైన పాయింట్ ఆఫ్ ఆర్డర్ ఏదయినా వుంటే కూర్చుంటాను. వారు మాట్లాడిన తరువాత నన్ను కూడా మాట్లాడనివ్వండి. అధ్యక్షా, నిన్న యిస్యూ అయిన ఆర్డినెన్స్ వల్ల రాష్ట్రంలో ఒక ప్రత్యేకమైన పరిస్థితి ఏర్పడింది. ఈ పరిస్థితులలో దాన్ని చర్చించవలసిన అవసరం వుంది. దీనికి రూల్స్ వర్తిస్తాయా లేదా అనే అనుమానం వున్నప్పటికీ, అత్యవసరమైన పరిస్థితి ఏర్పాడినప్పుడు చాలా అవసరమైనటువంటి విషయాలను చర్చించవలసివచ్చినప్పుడు తమరు అన్ని రూల్సును ప్రక్కకు పెట్టి చర్చించే అవకాశం కల్పించె విషయం రూల్సులోనే వుంది. ఆ దృష్ట్యా అవకాశం కల్పించవచ్చు. ఇప్పుడు జారీ అయిన ఆర్డినెన్సును బట్టి చూస్తే జరిగేది ఏమిటంటే, ఈ రాష్ట్రంలో మెడికల్ కాలేజెస్ వుంటాయా, పోతాయా అనే ఆందోళన జనానికి కలుగుతోంది. విద్యార్థులకు ఏమి చేయాలో తోచని పరిస్థితి ఏర్పడింది. వాస్తవానికి ఆర్డినెన్సును బట్టి చూస్తే కాలేజెస్ వుండడానికి వీలు లేదు అనే మాట మనకు ఖచ్చితంగా తేలిపోయింది. అటువంటప్పుడు ప్రభుత్వం కాలేజెస్ విషయంలో తమ నిర్ణయం ఈ సభ ద్వారా ప్రజలకు తెలియజేయవలసిన అవసరం వుంది. ఏమీ చెప్పకుండా బెల్లం కొట్టిన రాయిలాగా కూర్చుంటే ఎలా? ఏదో ఒకటి చెప్పమనండి. ఈ రాష్ట్ర విద్యార్థుల గతి 11.10
ఏమిటి? వారి భవిష్యత్తు ఏమిటి? ఇవన్నీ పట్టించుకోకుండా వుంటే ఎలా? ఉ.

(బెల్)

అధ్యక్షా, తమరు తొందరపడుతున్నారు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– సమయం వేస్టు అవుతుందని మీరే అంటారు.

శ్రీ సి. నర్సిరెడ్డి:– మీరు అక్కడ కూర్చున్నది మాట్లాడడానికి కాదు అధ్యక్షా. మమ్ములను అదుపుచేయడానికి కూర్చున్నారు. మీరు ఉపన్యాసాలు యివ్వాలనుకుంటే ఎట్లా? మా ఉపన్యాసాలు విని ప్రభుత్వానికి చెప్పవలసి వుంది. దయచేసి మేము చెప్పే మాటలు వినండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– మీరు దయచేసి ఉపన్యాసం చేయవద్దు. చెప్పేది సూటిగా చెప్పండి. వింటాము.

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు:– అధ్యక్షా.......

శ్రీ సి. నర్సిరెడ్డి:- రాష్ట్రంలో అయోమయ పరిస్థితి ఏర్పడింది. మెడికల్ విద్యార్థులు ఎవరైతే వున్నారో, వారి నుండి అడ్మిషన్స్ తీసుకోవాలి.

(ఇంటరప్షన్స్)

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు:- ప్రెస్ వాళ్ళు నవ్వుతున్నారు. మీరు మాట్లాడిందంతా ప్రెస్‌లో వస్తుంది లెండి. సభ సమయం అంతా మీరే వృధా చేస్తున్నారు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మీ తెలివితేటలు మొత్తుకున్నట్లు వున్నాయి, కూర్చోండి. ముద్దుకృష్ణమనాయుడుగారూ, శాసనసభ సమయం వ్యర్థం చేసి సభ తెలివితేటలు ఎక్కువ చేశారు. సభ సమయం ప్రతి రోజు వ్యర్థం చేస్తున్నారు.

శ్రీ సి. నర్సిరెడ్డి:- దయచేసి ఆఖరు మాట వనండి. తమను కోరేది ఏమిటంటే ప్రభుత్వం ఏమి చేయబోతున్నారో తెలుపమని. ప్రభుత్వం జీవోను విత్‌డ్రా చేస్తే చాలా సంతోషం. మేము కంగ్రాచ్యులేట్ చేస్తాము. రాష్ట్రపతి యిస్యూ చేసిన ఆర్డినెన్స్‌ను ఆనర్ చేస్తారా. లేక వ్యతిరేకిస్తారా? ఈ విషయం మాకు తెలియాలి. ఈ విషయంలో ప్రభుత్వానికి ఏదో ఒక విషయం తేల్చి చెప్పవలసిందిగా రూలింగ్ యివ్వండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- రామచంద్రారెడ్డిగారూ (శ్రీ పి. రామచంద్రారెడ్డిగారిని వుద్దేశించి) రాష్ట్రపతి ఆర్డినెన్స్ వల్ల క్రొత్త పరిస్థితి ఏర్పడింది.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి:- అధ్యక్షా........

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మీ విషయం తరువాత చూద్దాము. అవసరం అనుకుంటే మీకు తరువాత అవకాశం యిస్తాము.

శ్రీ యం. ఓంకార్:- అధ్యక్షా....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ప్రతి పాయింట్ మీద అందరు నిలబడి మాట్లాడనక్కర లేదు. Some views are being expressed by other opposition parties. ప్రెసిడెంట్ ప్రొమల్గేట్ చేసిన ఆర్డినెన్స్‌ను బట్టి ఈ కాలేజీల విషయం ఆలోచించవలసిన పరిస్థితి ఏర్పడుతున్నది. అపోజిషన్ మెంబర్స్ మెన్షన్ చేసిన దానిని బట్టి, ఇన్ ది లైట్ ఆఫ్ దట్, రిప్లయ్ కావాలని డిమాండ్ చేస్తున్నారు. ఇప్పుడు చెబుతారా, లేక తరువాత చర్చ పెట్టమంటారా? ఇంకొక రోజు చెబుతారా?

Sri P. Ramachandra Reddy:- I will talk to my colleague and tell in half an hour.

Mr. Deputy Speaker:- Now the House is adjourned for half an hour for tea break.

(The House then adjourned at 11.13 A.M.)

సభ తిరిగి మధ్యాహ్నం 12-30 గం·లకు సమావేశమైనది

(ఉపసభాపతి అధ్యక్షస్థానములో వున్నారు)

ప్రకటన

Mr. Deputy Speaker:- Matters given notice of under Rule 304 and Calling attention matter of urgent public importance are postponed.

All the Papers are deemed to have laid on the Table.

సభాసమక్షములో వుంచిన పత్రములు

1. Rules made under Section 217(5) of the Andhra Pradesh Gram Panchayats Act, 1964.

Copy in each of G.O.Ms.No. 52, P.R. & R.D. (Pts.III) Dept., Dt. 30-1-1989, G.O.Ms.No. 85, P.R. & R.D. (Mdl.I) Dept., Dt. 15-2-1992 and G.O.Ms.No. 214, P.R. & R.D. (Mdl.I) Dept., Dt. 13-4-1992, with which certain rules have been made, as required under sub-section (5) of Section 217 of the Andhra Pradesh Gram Panchayats Act, 1964.

2. Audit Report of the Andhra Pradesh State Financial Corporation for 1990-91.

Copy of the Audit Report on the Accounts of the Andhra Pradesh State Financial Corporation for 1990-91 in compliance with Section 37(1) of the State Financial Corporations Act, 1951.

సభాసమక్షములో పెట్టిన పత్రము

re: Report on the decisions of the Business Advisory Committee, held on 27-8-1992.

Copy of the Report on the decisions of the Business Advisory Committee taken at its meeting held on 27-8-1992.

(Interruption)

## సభాకార్యక్రమ సలహాసమితి నిర్ణయాలు

The following decisions were taken by the Business Advisory Committee at its meeting held on 27th August, 1992 in regard to the Business to be transacted in the Assembly.

| | |
|---|---|
| 6-9-1992 (Sunday) | HOLIDAY |
| 7-9-1992 (Monday) 8-9-1992 (Tuesday) | XVIII — General Education, Sports, Art and Culture.<br>XIX — Technical Education |
| 9-9-1992 (Wednesday) | III — Administration of Justice<br>X — Treasury, Accounts and other Fiscal Services.<br>XII — Police Administration<br>XIII — Jails Administration<br>XIV — Stationery and Printing Department<br>XVI — Fire Services<br>XVII — Pensions<br>L — Loans to Government Servants and other Miscellaneous Loans. |
| 10-9-1992 (Thursday) | HOLIDAY ( Milad-Un-Nabi) |
| 11-9-1992 (Friday) | NO SITTING |
| 12-9-1992 (Saturday) | HOLIDAY (Second Saturday) |
| 13-9-1992 (Sunday) | HOLIDAY |
| 14-9-1992 (Monday) | III — Administration of Justice<br>X — Treasury, Accounts and other Fiscal Services.<br>XII — Police Administration<br>XIII — Jails Administration<br>XIV — Stationery and Printing Department<br>XVI — Fire Services<br>XVII — Pensions<br>L — Loans to Government Servants and other Miscellaneous Loans. |
| 15-9-1992 (Tuesday) 16-9-1992 (Wednesday) | XXXI — Agriculture<br>XXXII — Animal Husbandry and Dairy Development<br>XXXIII — Fisheries<br>XXXIV — Forests<br>XXXV — Co-operation<br>XLVIII — Civil Supplies Administration |
| 17-9-1992 (Thursday) | XXIII — Labour and Employment<br>XL — Village and Small Industries<br>XLI — Industries<br>XLII — Mines and Minerals |

| | | |
|---|---|---|
| 18-9-1992 (Friday) 19-9-1992 (Saturday) | V — | Revenue and District Administration |
| | VI — | Stamps and Registration |
| | VII — | Excise Administration |
| | VIII — | Commercial Taxes Administration |
| | XXVIII — | Relief and Rehabilitation |
| | XXIX — | Relief on Account of Natural Calamities |
| | XXX — | Administration of Religious Endowments |
| | XLVI — | Survey and Statistics |
| 20-9-1992 (Sunday) | HOLIDAY | |
| 21-9-1992 (Monday) 22-9-1992 (Tuesday) | XXI — | Urban Development |
| | XXXVI - | Rural Development |
| | XLIX — | Compensations and Assignments to Local Bodies and Panchayati Raj Institutions |
| 23-9-1992 (Wednesday) | IX — | Transport Department |
| | XV — | Public Works |
| | XLIII — | Minor Port Development |
| | XLIV — | Roads and Bridges |
| 24-9-1992 (Thursday) | XX — | Medical and Health Services |
| 25-9-1992 (Friday) | I — | State Legislature |
| | II — | Governor and Council of Ministers |
| | IV — | Elections |
| | XI — | Secretariat and other Miscellaneous Administrative Services |
| | XXII — | Information and Publicity |
| | XLVII — | Tourism |
| 26-9-1992 (Saturday) | NO SITTING | |
| 27-9-1992 (Sunday) | HOLIDAY | |
| 28-9-1992 (Monday) | | Appropriation Bill |
| 29-9-1992 (Tuesday) | | Short Discussion on Service Matters |

The Committee also decided to have Short Discussions on the following subjects on the dates mentioned against them:-

1. Development activities in Telangana on 8-9-1992 (Morning)
2. Problems of Minorities, Wakf Board, Minorities Finance Corporation and Minorities Commission on 14-9-1992 (Evening).
3. Development activities in Rayalaseema on 15-9-1992 (Morning).
4. Law and Order on 17-9-1992 (Evening).
5. Drought conditions in the State on 21-9-1992 (Evening).
6. Development activities in Andhra on 22-9-1992 (Morning)

It was also decided to take up Government Bills in the Evenings of 16th and 18th September, 1992.

Private Members business will be taken up in the last two hours on every Friday.

## వివరణ నిమిత్తం కోరిన అంశం: రాష్ట్రంలో ప్రైవేటు వైద్య, దంత వైద్య కళాశాలలను మంజూరు చేయుట గురించి

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి:- నాకు అవకాశం ఇస్తామన్నారు. ఇవ్వాలి. దయచేసి నేను ఒక సెంటెన్సు మాట్లాడాలి.

శ్రీ ఎం. రఘుమారెడ్డి:- మెయిన్ అపోజిషన్ సర్, మమ్ముల్ని చూడండి.

(అంతరాయం)

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి:- నేను ఒక సెంటెన్సు మాట్లాడాలి.

శ్రీ ఎం. రఘుమారెడ్డి:- ఈ హౌసు అడ్జర్న్ చేసే ముందు తమరు మంత్రిగారితో స్టేట్‌మెంట్ ఇప్పిస్తాము, ప్రభుత్వం యొక్క అభిప్రాయం తెలియ చేస్తామని తమరు చెప్పారు. ప్రభుత్వం ఈ ఆర్డినెన్సు దృష్ట్యా ఏమి నిర్ణయం తీసుకుంది? జీ.ఓ. విత్‌డ్రా చేస్తున్నారా? ఇంకేమయినా ఆలోచిస్తున్నారా? యాక్టు ఎమెండు చేస్తున్నారా? ప్రైవేటు కాలేజెస్ విషయంలో విత్‌డ్రా చేయమని, ప్రభుత్వం యొక్క జీ.ఓ. ను విత్‌డ్రా చేయమని కోరాము మన్నిస్తున్నారా? దయచేసి తెలియజేయాలి.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి:- ఇందాక అడిగాను కూడా, మీరు అవకాశం ఇస్తామని ఇవ్వలేదు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- అవసరం అయితే తరువాత చూద్దాములెండి.

Sri Nalapareddi Sreenivasul Reddy:- Sir, kindly allow me to explain. The Ordinances issued by the President of India is at the instance of the Council of Ministers, headed by the Prime Minister Sri P.V. Narasimha Rao. The Ordinances were issued by the President of India, who is the custodian and guardian of the Constitution. The G.O. issued is in violation of the Ordinances. As per the Ordinances, the prior permission of the Medical Council of India and Dental Council of India should be obtained for establishment of Medical and Dental Colleges. The G.O. says that it can be given without prior permission. If that is the case, the intention of the Ordinances will be defeated. So, automatically, the G.O. will become infructuous and void. విత్‌డ్రా చేసుకున్నా ఒకటే, చేసుకోకపోయినా ఒకటే - Whether the amended legislation is valid or not, that is still pending in the High Court. The moment, the Ordinance was issued, the G.O. has become infructuous and null and void.

వాళ్ళు విత్‌డ్రా చేసుకునేది ఏమిటి? వాళ్ళు విత్‌డ్రా చేసుకున్నా ఒకటే. చేసుకోకపోయిన ఒకటే. So, the Chief Minister has violated all the canans of Law and Justice, all provisions of Law and all provisions of the Constitution.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- చెప్పారు కదా, మీ పాయింటాఫ్ వ్యూ ఎక్స్‌ప్లెయిన్ చేసారు కదా,

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి:- ఎందుకు సర్ నేనంటే మీకు అంత కష్టం?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మీరు అందరికంటే అన్‌డ్యూ అడ్వాంటేజ్ తీసుకుంటు న్నారు, ఇంతమంది కాంగ్రెసు మెంబర్సులో మీరే సమయం ఎక్కువ తీసుకుంటున్నారు.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి:- నేను లేచినప్పుడల్లా ఆ సీటులో కూర్చున్న వాళ్ళకు కోపం వస్తుంది, అంతా నా కర్మేమో.

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, అపోజిషన్ వైపు నుంచి మాట్లాడిన మిత్రులూ, ఇప్పుడు రఘుమారెడ్డిగారు ఇందాక మాట్లాడిన పెద్దలందరూ కూడా వారు చేసిన సూచన - నేను లేకపోయినప్పటికి కూడా నాకు తెలిసింది, శ్రీనివాసులురెడ్డిగారు ఒక మాట అన్నారు, జీ.ఓ ఈజ్ ఇన్‌ఫ్రక్ట్యుయస్. మీరు జీ.ఓ. విత్‌డ్రా చేసుకున్నా, చేసుకోక పోయినా ఎఫెక్టు లేదు అన్న మాట వారు ఆ కంక్లూజన్‌లో ఉంటే నేను యాడ్ చేసేది ఏమీ లేదు, అలా కాకుండా అపోజిషన్ పార్టీలోని వారు దానిపైన ఏమి చేస్తున్నారన్న మాట అడుగుతున్నారు కాబట్టి వారికి నేను జవాబు చెప్పవలసి ఉంటుంది, అధ్యక్షా, ఆర్డినెన్సు జారీ అయినట్లుగా పత్రికల ద్వారా వారికి తెలిసినట్లుగా నాకు తెలియడమే కాకుండా జారీ అయింది అన్న మాట నేను ఢిల్లీ నుంచి కూడా కన్ఫరమ్ చేసుకున్నాను, కాబట్టి దానిలో దేరార్ నో టూ ఒపీనియన్స్, అయితే ఆర్డినెన్సు కాపీ ప్రొక్యూర్ చేసే దానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నది. ఆర్డినెన్సు కాపీ రాగానే లాకు సంబంధించిన వారితో కూర్చుని ఏ రకమయిన చర్య తీసుకోవాలనే మాట ఆలోచించి తప్పనిసరిగా ఆర్డినెన్సులో ఉన్న స్పిరిట్ దృష్టిలో పెట్టుకుని ఈ ప్రభుత్వం వ్యవహరిస్తుందన్నది ఒక మాట. రెండవది, It is not an Ordinance confined to only the State of Andhra Pradesh. దేశం మొత్తం మీద మెడికల్ కాలేజీ, డెంటల్‌కాలేజీలు పెట్టే విధానంలో, ఇది వరకు ఉన్న పద్ధతులు ఏవయితే ఉన్నాయో తమరకు కూడా తెలుసు. ఇది వరకు ఒక కాలేజీ సేటప్ చేసిన తరువాత ఆ కాలేజీలో చదువుకునే విద్యార్థి డిగ్రీ పొందే సమయం, వచ్చేంతవరకూ అప్రూవల్‌కు మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా దగ్గర అవకాశం ఉండేది, కానీ ఇప్పుడు పత్రికల ద్వారా విన్నది చదువుకున్న తరువాత నాకు అర్థమయినది - సబ్జక్టు టు కరక్షన్ - ఆ వర్డింగ్ దానిలో ఏమి ఉన్నదీ నాకు తెలియదు కానీ ఏమి అర్థమవుతోందంటే - మెడికల్ కాలేజీ కానీ, డెంటల్ కాలేజీ కానీ రెండూ పెట్టబోయేముందు రెండిటికి రెండూ ఆర్డినెన్సులు జారీ చేసారు, ప్రియర్ పర్మిషన్ ఆఫ్ మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా కావాలి అనే మాట ఆర్డినెన్సులో ఉన్నదని అర్థమవుతోంది పత్రికలలో

చూచినప్పుడు. ఆర్డినెన్సు ఈజ్ ఇస్యూడ్ బై గవర్నమెంటాఫ్ ఇండియా. నాట్ బై అజ్.

శ్రీ ఎం. రఘుమారెడ్డి:– గవర్నమెంటాఫ్ ఇండియాది కూడా కావాలి.

శ్రీ కె. రోశయ్య:– వారు ఇంకొక మాట అన్నారు. మెడికల్ కౌన్సిల్‌ది కాకుండా గవర్నమెంటాఫ్ ఇండియాది కూడా అన్నారు. అందుకని ఆ ఆర్డినెన్సు ఎట్ ది ఎర్లియస్టు అపర్చ్యునిటీ ప్రొక్యూర్ చేసి లా వారితో కూర్చుని ఏ రకమయిన చర్య తీసుకోవాలో ఆ రకమయిన చర్య తీసుకుంటాము. ఇంకొక మాట. గవర్నమెంటాఫ్ ఇండియాలో ఉన్న ప్రధానమంత్రి, తన మంత్రివర్గం ఆమోదించిన తరువాతే ఏ ఆర్డినెన్సు అయినా వస్తుంది. ఇక్కడ కూడా అలాగే మంత్రివర్గం ఆమోదిస్తేనే ఆర్డినెన్సు వస్తుంది.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి:– ఇక్కడ మంత్రివర్గం ఆమోదించలేదు.

శ్రీ కె. రోశయ్య:– ఇప్పుడు ఇక్కడ మంత్రివర్గం ఆమోదించిందా. ఆమోదించలేదా అన్నది కాదు. ఇప్పుడు నాకు తెలిసినంతవరకూ ప్రొసీజరల్‌గా పెద్దలు శ్రీనివాసులురెడ్డి గారు అనుభవం కలిగిన వారు – వారు చెప్పేది నేను చెప్పను. నాకు తెలిసినంతవరకూ, నా పరిమితజ్ఞానంలో కేంద్ర ప్రభుత్వంలో మంత్రివర్గం ఆమోదం తరువాతే ఆర్డినెన్సు జారీ అవుతాయి. రాష్ట్రంలో కూడా రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తరువాత హౌసు ప్రోరోగ్ చేసిన తరువాత అవుతుందని మామూలుగా తెలిసినదే. వారికి ఇంకా విషయం ఎక్కువ తెలుసు కాబట్టి వారి సంగతి నేను చెప్పను. కానీ నాకు తెలిసిన విషయం. బట్ ఎనీ వే గవర్నమెంటు అక్కడ కాపీ కోసం అడుగుతున్నాము. ఆ కాపీ రాగానే, We will sit together and take a decision. Then, we will inform the House. Whatever decision, we will take, we will come back and inform the House.

శ్రీ ఎం. కోదండరెడ్డి (ముషీరాబాద్):– అధ్యక్షా, అధ్యక్షా.

(అంతరాయం)

Sri P. Ramachandra Reddy:- Let us leave it.

శ్రీ ఎం. కోదండరెడ్డి:– నా అభిప్రాయం తెలుసుకోవడానికి మీరు అనుమతించక పోతే ఎట్లా?

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:– దాని మీద చర్చ లేదు.

శ్రీ ఎం. కోదండరెడ్డి:– కేంద్రమంత్రిమండలి ఒక సముచితమయిన నిర్ణయం తీసుకుంది. దాని గురించి నా అభిప్రాయం చెప్పడానికి అవకాశం ఇవ్వండి.

(అంతరాయం)

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు:- వన్ మినిట్ సర్.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి:- ఆర్డినెన్సు టెలెక్స్ ద్వారా గవర్నమెంటుకు అందింది. కాదంటారా చెప్పండి. ఆర్డినెన్సు అందింది. లేకపోతే ఫోన్ చేసి తెలుసుకోవాలి.

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- నానఫిషియల్ రిజల్యూషన్ గురించి రామయ్యగారూ మాట్లాడండి.

(అంతరాయం)

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు:- ఒక్క నిమిషం అవకాశం ఇవ్వండి.

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎం. కోదండరెడ్డి:- సర్, నాకు అవకాశం ఇవ్వండి. సముచితమైన నిర్ణయం తీసుకోండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఇదొకటే బిజినెస్ కాదు. ఇంకా చాలా ఉంది. దీనికి సంబంధించి ఎవరు మాట్లాడినా ఎలవ్ చెయ్యను. నాన్ అఫిషియల్ బిజినెస్ ఉంది. రామయ్యగారూ, మీరు ప్రతిపాదించండి.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- అధ్యక్షా, వినండి, అధ్యక్షా......

శ్రీ ఎం. కోదండరెడ్డి:- నాకు అవకాశం ఇవ్వరా?

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- నో, నో, మీరు వినాలి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- వినవలసిన అవసరం లేదు. మీరు చెప్పేది చెప్పారు. ప్రభుత్వం రిప్లయ్ ఇచ్చింది.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- అధ్యక్షా, మీరు వినాలి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- వినేది లేదు. ఈ సబ్జెక్టు మీద ఎవరు ఏం చెప్పినా వినేది లేదు. రామయ్యగారూ......

శ్రీ పి. రామయ్య:– అధ్యక్షా, వ్యవసాయ కార్మికుల సంక్షేమానికి కనీస వేతనములను......

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– అధ్యక్షా, నో, వీల్లేదు.

శ్రీ టి. సీతారాం:– అధ్యక్షా, నాకు అవకాశం ఇవ్వండి.

శ్రీ ఎం. రఘుమారెడ్డి:– అధ్యక్షా......

శ్రీమతి కె. ప్రతిభాభారతి:– అధ్యక్షా, ఏమటండీ ఇది? వారి నిర్ణయం చెప్పరా?

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– నో, నో, నో........

శ్రీ టి. సీతారాం (ఆముదలవలస):– నాకు అవకాశం ఇవ్వాలి అధ్యక్షా.........

(తెలుగుదేశం పార్టీకి చెందిన గౌరవ సభ్యులు వారిస్థానాలలో నిలబడి తీవ్రంగా అభ్యంతరం తెలుపసాగారు)

శ్రీ పి. రామయ్య:– అధ్యక్షా, వ్యవసాయ కార్మికుల సంక్షేమానికి, కనీస వేతనములను సమర్థవంతంగా అమలు చేయుటకు యంత్రాగాన్ని ఏర్పాటు చేయుటకు, వ్యవసాయ కార్మికులకు వైద్య సహాయాన్ని అందించడానికి, వారు చనిపోయిన లేక ప్రమాదానికి గురైన సమయంలో తగిన నష్టపరిహారం చెల్లించడానికి, సమగ్ర చట్టాన్ని ప్రవేశ పెట్టుటకు వెంటనే చర్యలు తీసికోవలసిందిగా ఈ సభ ప్రభుత్వానికి సిఫార్సు చేస్తున్నది

(ఇంటరప్షన్స్)

శ్రీ టి. సీతారాం.– నో, నో, నో.....

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– వీల్లేదు.. ముందు మాకు అవకాశం ఇవ్వండి..

తెలుగుదేశం పార్టీకి చెందిన పలువురు గౌరవ సభ్యులు ఒక్కసారిగా తమస్థానాలలో లేచినిలబడి, బల్లలు చరుస్తూ అభ్యంతరం తెలియచేశారు)

శ్రీ ఎన్.టి. రామారావు:– అధ్యక్షా, కొంచెం వినండి....

శ్రీ పి. రామయ్య:– ఈ తీర్మానాన్ని ప్రతిపాదించడానికి ఉన్నటువంటి.........

ప్రైవేటు వైద్య, దంత వైద్య కళాశాలల మంజూరు
చేయుట గురించి.

శ్రీ ఎన్.టి. రామారావు:– అధ్యక్షా,

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– రామారావుగారూ, అపోజిషన్ లీడర్‌గా కాకుండా రాజకీయ నాయకుడిగా, పెద్దగా గుర్తించి అవసరమయిన దానికంటే ఎక్కువ టైమే ఇస్తున్నాను. అయినప్పటికీ మాట మాటకు అడ్డురావడం భావ్యం కాదు. నాన్ అఫిషియల్ బిజినెస్ కావాలి కదా?

శ్రీ ఎన్.టి. రామారావు:– అవసరం ఉండే మాట్లాడుతున్నాను. రేపుబంద్‌కు కాల్ ఇచ్చారు. జరిగే పర్యవసానాలకు ప్రభుత్వం బాధ్యత వహించాలి. వారి నిర్ణయం చెప్పడానికి ఏమిటి ఆలస్యం?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ఆర్డినెన్స్ కాపీ తెప్పించిన తరువాత నిర్ణయం తీసుకుంటామన్నారు కదా? మీ వద్ద అథెన్‌టికేటెడ్ కాపీ ఉందా చెప్పండి.

శ్రీ ఎన్.టి. రామారావు:– ఇది పబ్లిక్ డాక్యుమెంట్. దొడ్డిదారిన తెప్పించనక్కర లేదు. ప్రభుత్వం ఆ మాత్రం చెయ్యలేదా? 'ఫాక్స్' ద్వారానయినా తెప్పించవచ్చు.

శ్రీ పి. అశోకగజపతిరాజు:– సర్, పాయింట్ ఆఫ్ ఆర్డర్.

శ్రీ ఎం. కోదండరెడ్డి:– సర్, సర్.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ఆర్డినెన్స్, మెడికల్ కాలేజెస్‌కు సంబంధించి ఎవరు ఏం మాట్లాడినా రికార్డులోకిపోదు.

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– నో, నో, నో.

(తెలుగుదేశం పార్టీకి చెందిన గౌరవ సభ్యులు తమస్థానాలలో లేచినిలబడి తీవ్ర అభ్యంతరం తెలిపారు)

(ఇంటరప్షన్స్)

శ్రీ పి. అశోకగజపతిరాజు:– పాయింట్ ఆఫ్ ఆర్డర్ సర్.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– నో పాయింట్ ఆఫ్ ఆర్డర్. కూర్చోండి.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– అధ్యక్షా, మీరు అవకాశం ఇవ్వాలి.

శ్రీ ఎన్. యతిరాజారావు (చెన్నూరు):– మమ్మల్నే కూర్చోమంటున్నారు. అధికార పక్షం వారు కూడా మాట్లాడుతున్నారు.

శ్రీ ఎం. కోదండరెడ్డి:- అధ్యక్షా, నాకు అవకాశం ఇవ్వరా...

(ఇంటరప్షన్స్)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- సభను అర్ధగంట పాటువాయిదా వేస్తున్నాను.

(సభ మధ్యాహ్నం గం. 12.46 నిమిషములకు వాయిదా పడినది)

సభ తిరిగి మధ్యాహ్నం 1-40 గం.లకు సమావేశమైనది
(ఉపసభాపతి అధ్యక్షస్థానములో వున్నారు)

## సభా కార్యక్రమము

**Mr. Deputy Speaker:- There is no afternoon Session, to-day. The House is adjourned to meet again at 8-30 a.m., on Tuesday the 1st September, 1992.**

**(The House, then adjourned at 1-40 P.M. to meet again at 8.30 a.m., on Monday, the 1st September, 1992.)**

----00----

పేజి నెం.


పెటిషను సమర్పణ:

– కావలికార్ల పరిస్థితి గురించి. .. 577

వివరణ నిమిత్తం కోరిన అంశం:

– రాష్ట్రంలో ప్రైవేటు వైద్య, దంత వైద్య కళాశాలలను మంజూరుచేయుట గురించి. .. 577

ప్రకటన. .. 585

సభాసమక్షములో వుంచిన పత్రములు. .. 585

సభాసమక్షములో పెట్టిన పత్రము. .. 585

సభాకార్యక్రమ సలహా సమితి నిర్ణయాలు. .. 586

వివరణ నిమిత్తం కోరిన అంశం:

– రాష్ట్రంలో ప్రైవేటు వైద్య, దంత వైద్య కళాశాలలను మంజూరుచేయుట గురించి. .. 588

సభా కార్యక్రమము. .. 594